# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 28, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

విధులు సమర్థవంతంగా నిర్వహించాలి
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



16లో...



## కాంగ్రెస్‌లో పదవుల పందేరం

- నామినేటెడ్ పదవులపై గంపెడు ఆశలు
- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

నల్లగొండ, ప్రభాతవార్త : కాంగ్రెస్‌లో పదవుల పందేరం ఇక ప్రారంభం కానుంది. ర్రాష్టంలో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఇక నేతల దృష్టి పదవులపై పడింది. ఎంపీ ఎన్నికల అనంతరం పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులు భర్తీకి నోచుకోనున్నాయి. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సమాలోచన చేస్తుంది. ప్రజాప్రతినిదులను గెలిపించుకునే బాధ్యత తమదేనంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించడాన్ని బట్టి ఎంపీ ఎన్నికల అనంతరం స్థానిక ఎన్నికల సంగ్రామం తథ్యమన్న సంకేతాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతల్లో అలజడి మొదలైంది. తమ తమ నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో ఎవరికి వారే నిమగ్నమయ్యారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌లో నూతనోత్సాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

వివరాలు 2లో..



## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

- ఏర్పాట్లు చేసిన అధికారులు
- పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు
- నిమిషం ఆలస్యం అయినా అనుమతించరు
- ప్రశ్నాపత్రాల్లో తప్పులు లేకుండా చర్యలు తీసుకున్న అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట : నేటి నుండి ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ర్రాష్ట వ్యాప్తంగా 1,521 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 9,8978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు అధికారులు తెలిపారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ సారి ప్రశ్నాపత్రాల్లో ఎలాంటి తప్పులు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, ఇన్విజిలేటర్‌ల నియామకం పూర్తి అయ్యింది. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటు చేశారు.

2లో...

## ఐదు రోజుల్లో జలాశయాలను విడుదల

- ఇరిగేషన్ శాఖను కుదిపేసిన వార్త ప్రత్యేక కథనాలు
- రంగంలోకి దిగిన ఇరిగేషన్ శాఖ ఛీఫ్ ఇంజనీరింగ్ బృందం
- దేవాదుల ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీర్ రమేష్



వార్త ఎఫెక్ట్




గుండాల, ఫిబ్రవరి27,ప్రభాతవార్త : వ్యవసాయ రైతంగానికి సాగునీరు లభించక మన్నీరు, మున్నీరు అవుతున్న సాగునీటి విడుదలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనాలతో వాస్తవ సంఘటనలను వెలుగులోకి తెచ్చింది. సోమవారం వార్త దినపత్రికలో తలపున్నే రిజర్వాయర్ ... తడవని మత్తడి శీర్షికతో పాటు మంగళవారం నిట్టనిలువునా జలదోపిడి ... నిద్రావ్యస్థలో అధికార యంత్రాంగం అనే శీర్షికలతో మరో ప్రత్యేక కథనంతో వెలుగులోకి తేవడంతో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులను కుదిపేసినట్లు అయ్యింది. నవాబుపేట రిజర్వాయర్‌లో నీళ్ళు లేక వెలవెలబోతున్నా సంఘటనపై ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన ప్రత్యేక కథనాలకు దేవాదాల ప్రాజెక్టు నిర్వాహాన్ని పర్యవేక్షిస్తున్న

2లో..

## భార్యపై భర్త బ్లేడుతో దాడి

- భార్య, వదినకు తీవ్రగాయాలు



గరిడేపల్లి, పిబ్రవరి 27 ప్రభాతవార్త : కట్టుకున్న భార్యపై భర్త బ్లేడుతో దాడి చేసిన సంఘటన మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్వపల్లిలో చోటుచేసుకుంది. ఈవివాదంలో అడ్డువచ్చిన వదినపై కూడా దాడి చేయటంతో ఇద్దరికి గొంత వద్ద తీవ్రగాయాలయ్యాయి.

2వ పేజీలో...

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. సమయానికి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగు, సాగునీటి, విద్యుత్, వైద్యసదుపాయాలను కల్పించారు. ఒక్కొక్క సెంటర్‌లో ఒక నర్సును వైద్యసేవల నిమిత్తం అందుబాటులో ఉంచారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉంచారు. కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే ప్రశ్నాపత్రాలను తెరవనున్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో హాల్‌టిక్కెట్లను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుండి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ సంతకాలు లేకపోయినప్పటికి పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నారు. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రాలలోకి అనుమతించమని అదికారులు ఆదేశించారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కానుంది. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పావు గంట ముందుగానే ఓఎమ్మార్‌షీటు అందజేశారు. విద్యార్థులు పూర్తి వివరాలను 9 గంటలలోపు చూసుకుని తప్పులు దొర్లితే ఇన్విజిలేటర్‌లకు తెలియజేయాల్సి ఉంటుంది. సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పరీక్షా కేంద్రాలలోకి అనుమతించరు. కేంద్రాల్లోకి విద్యార్థులను పంపేముందు చెక్ చేసి పంపాల్సి ఉంటుంది. పరీక్షలు ఫోబియో వెంటాడుతూ ఆందోళనకు గురయ్యే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఇంటర్‌బోర్డు అధికారులు టెలిమానస్ పేరుతో టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు 14416, 040-24655027 నెంబర్‌లను ఫోన్ చేయవచ్చు. పరీక్షలు అనగానే ఆందోళన, ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు సదరు ఫోన్ నెంబర్‌లకు ఫోన్ చేయవచ్చు. పరీక్షల్లో కాపీ కొట్టినా ఒకరికి బదులు, మరొక విద్యార్థి పరీక్ష రాసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. కాపీ కొడుతూ పట్టుబడిన విద్యార్థులను డిబార్ చేయడంతో పాటు డ్యూటీలో ఉన్న అధికారులపైన, ఇన్విజిలేటర్‌లపై చర్యలు తీసుకుంటారు. ఒత్తిడి నివారణకు టెలిమానస్ టోల్‌ఫ్రీ నెంబర్‌లు 24గంటలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లాలో ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అదికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జిల్లాలో 32 పరీక్షీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 16,602 ంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 8,285 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 8,315 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలోని 32 పరీక్షా కేంద్రాల్లో ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లను నియమించినట్లు తెలిపారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. సిట్టింగ్ స్క్వాడ్‌లను కూడా మూడు బృందాలను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 850 మంది ఇన్విజిలేటర్‌లను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు భయాందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కృష్ణయ్య కోరారు. అన్ని కళాశాలల్లో విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని, నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రాలలోకి అనుమతించరని అన్నారు. ఏది ఏమైనప్పటికి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# కాంగ్రెస్‌లో పదవుల పందేరం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రభుత్వం ఏర్పాటు అయ్యి కొద్ది నెలలే అవుతున్నప్పటికి ప్రస్తుతం తెరపైకి పార్లమెంట్ ఎన్నికలు రావడంతో రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఆ ఎన్నికలపైనే దృష్టి సారించింది. గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పదవికాలం ముగిసినప్పటికి తిరిగి పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేని సమయం లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్‌ల పాలనలో గ్రామపంచాయతీలు నడుస్తున్నాయి. అయితే ఎంపీ ఎన్నికల అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికలు ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మహాలక్ష్మి, గృహజ్యోతి స్కీంలు ప్రారంభం సందర్భంగా మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేసిన కార్యకర్తల శ్రమను గుర్తిస్తామని, త్వరలో జరిగే సంస్థాగత ఎన్నికల్లో సర్పంచ్‌లు, వార్డుమెంబర్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ చైర్మన్‌లను గెలిపించుకునే బాధ్యత తమదేనని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇక ఎంపీ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి తీరుతాయన్న వాస్తవం వెలుగు చూసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుండే తమ తమ వ్యూహారచనకు పదును పెట్టారు. నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పెద్ద ఎత్తున చేపడుతున్న నేపథ్యంలో ఆశావాహులు ఆయా పదవులను కైవసం చేసుకునేందుకు తమ తమ నేతల ప్రసన్నంకై పావులు కదుపుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవుల భర్తీకై నోటిఫికేషన్ కూడా వెలువడింది. కొన్ని చిన్న చిన్న ఆలయ పాలకమండలి ఏర్పాటుకు కూడా నోటిఫికేషన్ విడుదల అయ్యింది. అయితే ఎంపీ ఎన్నికల అనంతరం నామినేటెడ్ పదవుల వ్యవహారం తేలే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గ్రంథాలయాలు, ఇతర ఆలయ పాలక మండలిలు, వక్ఫ్‌బోర్డు, వివిధ రాష్ట్ర స్థాయి చైర్మన్ మెంబర్‌ల పదవులు దక్కించుకునేందుకు ఆశావాహులు ఎవరికి వారే ప్రయత్నాల్లో ఉన్నారు. దాదాపు పదేండ్ల విరామం తరువాత అనేక పదవులు దక్కే అవకాశం ఉండడంతో కాంగ్రెస్ నేతల్లో ఆనందోత్సాహాలు వ్యక్తం అవుతున్నాయి. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులను కూడా దక్కించుకునేందుకు పలువురు యత్నిస్తున్నారు. త్వరలో అన్ని రకాల కమిటీలు ఏర్పాటుకు నోచుకోనున్నాయని సాక్షాత్తు సీఎంనే ప్రకటించడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబుకుతోంది. అయితే ఈ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో నేతల పనితీరును గీటురాయిగా పెట్టుకుని రానున్న స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో ప్రియార్టీ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో తమ తమ పనితీరును నేతల ముందు చూపించి లబ్ధిపొందాలని కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు సైతం సమాలోచనలు చేస్తున్నారు.

# ఐదు రోజుల్లో జలాశయాలను విడుదల చేయిస్తాం





మొదటి పేజీ తరువాయి

వరంగల్ ఛీఫ్ ఇంజనీర్ రమేష్ సారధ్యంలో ప్రత్యేక బృందం అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి స్టేషన్‌ఘన్‌పూర్ మండలం బోయినిగూడెం గ్రామం వద్ద పాలకుర్తి నియోజకవర్గానికి రిజర్వాయర్ నీళ్ళు వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన 4ఎల్ కాలువను అనుసంధానం చేసిన వద్ద తక్షణమే రెగ్యులేటర్ గేట్లు ఏర్పాటు చేయాలని కింది స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బోయినగూడెం నుండి నవాబుపేట రిజర్వాయర్ వరకే వచ్చే ప్రధాన కాలువకు సీసీతో పాటు లైనింగ్ నిర్మాణ పనులను ప్రారంబించేలా అందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. 5 రోజుల్లోగా నవాబుపేట రిజర్వాయర్‌లోకి జలాశయాలను నింపి గుండాల, లింగాలఘనపురం, దేవరప్పుల మండలాలకు సాగునీటిని విడుదల చేయాలని ఛీఫ్ ఇంజనీర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్‌నుండి నవాబుపేట రిజర్వాయర్‌లకు వచ్చే ప్రధాన కాలువలో పేరుకుపోయిన ఇసుక మేటలతో పాటు చెత్తచెదారాన్ని తక్షణమే తొలగించాలని యంత్రాలను బోయినగూడెం సమీపంలోకి తెప్పించి స్వయంగా పనులు ప్రారంభించారు. పనులను ఎప్పటికప్పుడు దగ్గరుండి పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. నవాబుపేట రిజర్వాయర్‌లోకి వచ్చే సాగునీటిని దారి మళ్ళీస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు మార్గదర్శకాలను సూచించారు. గుండాల మండలంలో అసంపూర్తిగా ఆగిపోయిన కాలువల నిర్మాణాలను తవ్వడంతో పాటు కాలువల తవ్వకంలో భూములు కోల్పోయిన రైతులకు మిగిలిపోయిన పరిహారాన్ని చెల్లించేలా ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. ఆయన వెంట దేవాదుల ప్రాజెక్టు ఎస్ఈ సురేష్, ఈఈ డీ.వినయ్‌బాబు, డీఈ శేషగిరి రామకృష్ణ, ఏఈ రఘు, తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ సాయి చైతన్యంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**మోత్కూర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో చిన్నారులు వేర్వేరు వేషాధారణలో ప్రేక్షకులను మంత్ర ముగ్దులను అలంకరించడం జరిగింది. వారిని పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బి.కవిత, ఉపాధ్యాయ బృందం, చిన్నారుల తల్లిదండ్రులు అభినందించారు.

# మోత్కూర్ మండల నూతన గౌడ సంఘ కమిటీ ఎన్నిక



**మోత్కూర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

మంగళవారం మోత్కూర్ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరా స్వామి గుడి వద్ద మోత్కూర్ గ్రామ గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు బీసు సత్యం అధ్యక్షతన మోత్కూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నూతన మోత్కూర్ మండల గౌడ సంఘ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా గుండాగోని రామచంద్రు గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా తండ సత్తయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా బోడిగే మచ్చగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ బాలరాజు గౌడ్, సహాయ కార్యదర్శి బీమగాని నర్సయ్య గౌడ్, కోశాధికారిగా గణగాని కృష్ణ గౌడ్, సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# భార్యపై భర్త బ్లేడుతో దాడి





మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే కాల్వపల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మిని మేళ్లచెర్వు మండలం రూపూరు గ్రామానికి చెందిన ఎరుకలపూడి నాగార్జునకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. గత కొంతకాలంగా భార్య,భర్తల మధ్య గొడవలు జరిగి కేసుల వరకు వెళ్లారు. విడాకులకోసం దరఖాస్తు కూడా చేసుకున్నారు. అయితే మంగళవారం రాత్రి సుమారు 8గంటల ప్రాంతంలో నాగార్జున కాల్వపల్లిలోని అత్తగారింటికి వచ్చి భార్య నాగలక్ష్మితో గొడవ పడ్డాడు. ఈగొడవలో భార్య నాగలక్ష్మిని బ్లేడుతో గొంతుపై గాయపర్చాడు. అక్కడే ఉన్న నాగలక్ష్మి అక్క స్వరూప అడ్డుకోగా ఆమెను కూడా బ్లేడుతో గొంతుపై గాయపర్చాడు. ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో నాగార్జున అక్కడి నుంచి మోటర్‌సైకిల్‌పై పరారవుతుండగా కిందపడ్డాడు. వెంటనే గ్రామస్తులు నాగార్జునను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. తీవ్రంగా గాయపడిన నాగలక్ష్మి, స్వరూపలను హుజుర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. జరిగిన సంఘటనపై గరిడేపల్లి పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ప్రాంతంలోని వక్ఫ్ బోర్డు భూములపై సమగ్ర సర్వే చేసి అన్యాక్రాంతం కాకుండా హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వక్ఫ్ భూముల పరిరక్షణ వేధిక మండల కమిటీ ఆద్వర్యంలో మంగళవారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్ మాట్లాడుతూ చౌటుప్పల్‌లోని సర్వే నెం. 356తో పాటు అనా ్యక్రాంతమౌతున్న వక్ఫ్ బోర్డు భూములపై సమగ్ర సర్వే చేసి పరిరక్షించలని కోరారు. లక్కారంలోని సర్వే నెం. 114లో శాశ్వత నపిర్మాణం కోసం అదికారులు అనుమతి ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా అధికారులు వక్ఫ్ బోర్డు భూములపై సర్వే చేయాలన్నారు. అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ భూముల పరిరక్షణ వేధిక జిల్లా కన్వీనర్ ఎండి.ఇబ్బాల్, లతీఫ్,



ఎండి.పాషా, గౌస్, బండారు నర్సింహా, ఎండి.గోరెమియా, రహీం, రఫీ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఎండి.ఖయ్యూం, ఎండి.ఖాసీం, ఎండి.వాజిద్, మున్నా, ఇబ్రహీం, యూసుఫ్, ఖాసీం, యూనిస్, ఆసాద్ తదితరులున్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి ఘన సత్కారం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మీడియా అకామడీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం చౌటుప్పల్ సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి హైద్రాబాద్‌లోని ప్రజాపక్షం కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొట్ట సత్యం, కె.శేఖర్ తదితరులున్నారు.

## ఘనంగా శివశంకర్ వర్ధంతి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 27:*



దివంగత కేంద్ర మాజీ మంత్రి మంజూల శివశంకర్ 7వ వర్ధంతిని మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో హాలియాలోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులుమాట్లాడుతూ శిశంకర్ అశయాలను కొనసాగిస్తూ మున్నూరు కాపు సంఘం ఐక్యతతో సామాజిక సేవా కార్యక్రమానికి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అకుల శ్రీను, మున్సిపాలిటీ అధ్యక్షులు గోపిశెట్టి నర్సింహా, కొత్త వెంకటేష్, సూగూరు నారాయణ, చాపల వెంకటేశ్వర్లు, అన్నెబోయిన వెంకటయ్య, నల్లగొండ సుధాకర్, నల్లగొండ శ్రీను, చాపల నరేందర్, చాపల సైదులు, డాక్టర్ జలపాటి రాఘవేంద్ర, బైరెడ్డి సంపతయ్య, గోపిశెట్టి సత్య నారాయణ, గోపిశెట్టి మధు, బండి రమేష్, లోకసాని వెంకటయ్య, వనమాల కోటి, ఎడ్ల సోమయ్య, ఇండ్ల అంజిబాబు, తెలకపల్లి శ్రీనివాస్, లోకసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి బొడిగె రాజీనామా

*చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పదవికి ఆ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె ఆనంద్ రాజీనామా చేశారు. గత 11 సం.రాలుగా వివిధ హోదాల్లో బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారు. వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

*డిండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన డిండి మండలంలోని ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం స్థానిక స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలను బోధించారు.ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను మెమోంటోలతో సన్మానించారు. విద్యార్థిని,విద్యార్థులు తమకు కేటాయించిన విధంగా ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కాట్రావత్ రాఘవ, విద్యా శాఖమంత్రిగా సుమిత, కలెక్టర్‌గా నేహా,జాయింట్ కలెక్టర్‌గా భాగ్యలక్ష్మి, డిఈఓగా ముజమీర్, ఎమ్మెల్యేగా కడారి నితిన్,సర్పంచి హరీష్, అడిషనల్ కలెక్టర్‌గా షాబుద్దీన్, ఆర్‌డిఓగా



శ్రేష్ట, ఎంపిడిఓగా అక్షిత, డిప్యూటీ డిఈఓగా పల్లవి వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, తిరుపతయ్య, జయరాజు, జంగారెడ్డి, శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గోరేటి పుల్లమ్మ, రమాదేవి, వేణు, ప్రభావతి, లాల్‌సింగ్, లెనిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు అకాంక్ష విద్యార్థి ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 27:*




67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో అండర్–14 క్రికెట్ పోటీలకు నల్లగొండ జిల్లా జట్టు తరుపున హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష స్కూల్‌కు చెందిన విద్యార్థి అర్.దత్తు(9వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల యజమాన్యం తెలిపారు. ఎంపికైన విద్యార్థి ఈనెల 26,27, 28,29 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోజరిగే పోటీలలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు అవుల చంద్రశేఖర్, ఎంపికైన విద్యార్థి దత్తులను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు , ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## నిరుద్యోగులకు ప్రతీక్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

గ్రంధాలయాలకు పుస్తకాల అందజేత

*నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త*



నిరుద్యోగ యేవతీ యువకులకు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఫౌండేషన్ సిఈఓ ఎంవి గోనారెడ్డి , నల్లగొండ పట్టణ కాంగ్రెకస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల లైబ్రరీ, జిల్లా కేంద్ర గ్రంధాలయానికి పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు ఈ పుస్తకాలు ఎంతో ఉయోగపడతాయని తెలిపారు. యువత చదువుకుంటూనే ఉద్యోగల అవకాశాలను సాధించుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థాయికి వెళ్తారని సూచించారు.ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చదువుకునే విద్యార్థులకు పుస్తకాలు, ఉద్యోగాల సాధన కోసం ప్రిపేర్ అయ్యే వారికి ఉచితంగా సట్డఈ మెటీరియల్ అందజేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పలువురు నిరుద్యోగులు గ్రంధాలయంలో తమకు మధ్యాహ్న భోజనసదుపాయం కల్పించాలని కోరారు.ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥గన్‌శ్యామ్, అధ్యాపకులు, లైబ్రరీ ఇంచార్జ్ సుంకరి రాజారాం, జిల్లా కేంద్ర గ్రంధాలయ సీనియర్ అసిస్టెంట్ నర్సిరెడ్డి, మధుసుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 27:*




ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ కోరారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని, తాగునీరు, లైటింగ్, ప్యాన్,న వెలుతూరు ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు వత్తిడికి లోనూకాకుండా ఉపాధ్యాయులు తల్లి తండ్రులు ప్రొత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో నల్లబెల్లి జగదీష్, చందు, సాయి, నవీన్, గోపి, రంగా తదితరులు పాల్గొన్నారు.

## స్వయంపరిపాలన దినోత్సవం

*కట్టంగూర్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త*

మండలంలోని ముత్యాలమ్మగూడెంలోని ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా చక్కగా వ్యవహరించి పలువురి ప్రశంసలను పొందారు.ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థినివిద్యార్థులకు బహమతులను అందజేసి అభినందించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జెల్లా మల్లిఖార్జున్, ఉపాధ్యాయులు మూడుదుడ్ల సత్యనారాయణ, కె.భవానీ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెంలో నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్‌లను పరీక్ష అయ్యేంత వరకు మూసి వేయాలని ఎస్సై అజయ్‌కుమార్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్‌లు ధనవిజయలక్ష్మి, సోమయ్య



తెలిపారు. మంగళవారం ఇన్విజిలేటర్ల సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు నర్సింహారాజు, రవి, పాల్గొన్నారు.




# ఎండుతున్న వరిపైర్లను రక్షించాలి

*నడిగూడెం, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

మండలంలోని సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు సాగు చేస్తున్న వరిపైర్లు ఎండిపోతున్నందున సాగర్ నీటిని విడుదల చేసి వరిపైర్లను రక్షించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. ఎకరాకు రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టి వరిసాగు చేయగా తీవ్రవర్షాభావ పరిస్థితులతో వరిపైర్లు ఎండిపోతున్నాయని అన్నారు. వేలరూపాయలు ఖర్చు చేసి వరి సాగు చేసినప్పటికి భూగర్భనీటిమట్టం అడుగంటడంతో పెట్టిన పెట్టుబడి పూడే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సమస్య ఏర్పడకుండా సాగర్ నీటితో చెరువులను నింపాలన్నారు. ఎండిపోతున్న వరిపైర్లను కాపాడేందుకు సాగర్ నీటిని విడుదల చేసి వరిపైర్లను రక్షించాలని కోరారు. లేనిపక్షంలో రైతులు అప్పుల పాలు కాక తప్పదని అన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

*నడిగూడెం, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ నీటిపారుదల సివిల్‌సప్లై అధికారి నలమాధ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫ్లెక్సీలకు మంగళవారం నడిగూడెంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ తిరుపతమ్మ మాట్లాడుతూ .. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా నాలుగు గ్యారెంటీల అమలుకు చర్యలు తీసుకుందని అన్నారు. 200ల యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కోదాడ హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగు తుందని అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నాయకత్వంలో రెండు నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, మల్లమ్మ, మంగమ్మ, చిట్టెమ్మ, భద్రమ్మ, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం అందరి బాధ్యత

*నడిగూడెం, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*



ప్రకృతి వ్యవసాయం అందరి బాధ్యత అని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.గోపి అన్నారు. మంగళవారం మండలంలోని వల్లాపురం, సిరిపురం, నారాయణపురం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం పూర్తిగా రసాయనాలతో కూడుకున్నందున అధికమొత్తంలో రసాయన ఎరువులు ఉపయోగించడంతో రోగాలు పెరుగుతున్నాయని అన్నారు. రైతులంతా తమకు ఉన్న వ్యవసాయ భూమిలో ఆర ఎకరంలో ఎలాంటి రసాయన మందులు వాడకుండా సహజ వనరులతో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. భూసారం పెరగాలంటే పశువుల పేడ, జీవామృతం, గణ జీవామృతం ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరయ్య, జగదీష్‌రెడ్డి, రవిరెడ్డి, సీతారామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్‌ల నందు ఫిర్యాదుల రిజిస్టర్ ఏర్పాటు: ఏడి వినోద్‌కుమార్

*మునగాల,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*


మునగాల సబ్ డివిజన్ పరిధిలోని సబ్‌స్టేషన్‌లలో ఫిర్యాదుల నమోదు రిజిస్టర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి దానిని ఏ విధంగా వినియోగించు కోవాలో సబ్ డివిజన్ నందు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇంచార్జి ఏడి వినోద్‌కుమార్ వివరించారు. మండల పరిధిలోని మునగాల 9491065779, రేపాల 9491065780, తిమ్మారెడ్డిగూడెం 8333904575, ఆకుపాముల 9491065782, నేలమర్రి 8333904573 సబ్‌స్టేషన్‌ల నందు సెల్‌ఫోన్‌లను ఏర్పాటు చేసి వాటికి నెంబర్లను కేటాయించినట్లు తెలిపారు. మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే ఏ సబ్‌స్టేషన్ పరిధిలోని వస్తదో గుర్తించి తెలిపిన నెంబర్‌కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అట్టి ఫిర్యాదును స్వీకరించి సిబ్బంది రిజిస్టర్ నందు నమోదు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డివిజన్ పరిధిలో వ్యవసాయానికి నిరంతరంగా 21 గంటలు విద్యుత్ ప్రసారం కొనసాగుతుందని అన్నారు. అంతరాయం ఏర్పడిన సమయంను మిగులు సమయంలో సరఫరా చేసి



కవర్ చేస్తామని అన్నారు. వ్యవసాయ వినియోగానికి 21 గంటలు, గృహ వినియోగానికి 24 గంటలు నిరంతరం విద్యుత్ ప్రసారం కొనసాగుతుందని అన్నారు. ప్రసారంపై ఎటువంటి అపోహలను నమ్మవద్దు అని అన్నారు. ఈ సమావేశంలో ఏఈ వికాస్, సబ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*



మార్చి 1న పట్టణంలో జరిగే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మార్చి 1వ తేదీన కోదాడ పట్టణంలో జరగనున్న విజయ సంకల్ప యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సభ విజయవంతానికి నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నూనె సులోచన, నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణ, విజయ సంకల్ప యాత్ర మొబలైజేషన్ ఇంచార్జి వంగవీటి శ్రీనివాసరావు, చిలుకూరు శ్రీను, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైన్స్ డే సందర్భంగా తేజ విద్యార్థుల వినూత్న ప్రదర్శన

*కోదాడ రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

స్థానిక తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం సైన్స్ డే ఆకారంలో కూర్చొని విన్నూత్న ప్రదర్శన చేశారు. విద్యార్థులు సైన్సు ఫలితాలను, ఫలాలను ప్రజలు ఉపయోగించుకోవాలని, ప్రజలు మూఢనమ్మకాల నుండి బయటపడి సైన్సును విశ్వసిస్తూ సూర్య కుటుంబంలో అన్ని గ్రహాల, ముఖ్యంగా భూమిపై జరిగే అనేక పరిశోధనల కారణంగానే ఈ విశ్వ రహస్యమును చేధించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎస్ఎల్ఎన్, ఎస్ఎన్ఆర్, ఖయ్యూం, పావని, హసీనా రేణుక, రమేష్, వెంకటేశ్వర్లు, నవ్య, సెక్రటరీ సంతోష్‌కుమార్, ప్రిన్సిపాల్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ సోమ నాయక్, ఇన్చార్జులు రామ్మూర్తి, రూబీ తదితరులు పాల్గొన్నారు.




# నగర సంకీర్తనలో పాల్గొన్న మహిళా భక్తులు

*కోదాడ రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో మంగళవారం నిర్వహించిన నగర సంకీర్తనలో భాగంగా భక్తులు చేసిన జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మారుమోగింది. కాలనీలోని తుమాటి హైమా సురేష్ రెడ్డి ఇంటి వద్ద నుండి బయలుదేరిన ర్యాలీని కోదండరామ ఆలయ కమిటీ సభ్యులు ఒకరైన నాగమణి ప్రారంభించారు. అక్కడి నుండి కాలనీలోని పురవీధుల్లో మహి భక్తుల కోలాటాల ప్రదర్శన మధ్యన నగర సంకీర్తన ఊరేగింపు కొనసాగింది. పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.



## రైతుల ఉద్యమానికి మద్దతుగా ర్యాలీ : అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

కేతేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



ఢిల్లీ శివారులో గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న రైతులకు మద్దతుగా నేడు ఉదయం 11 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నామని పత్రిక సమావేశంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి తెలిపారు. పంటలకు కనీస మద్దతుధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని, రైతులకు రుణ హామీ, పెన్షన్ సదుపాయం కల్పించాలని స్వామినాథన్ కమీషన్ ఫార్ములాను అమలు చేయాలని, ఢిల్లీలో నిరసనలు తెలియజేస్తున్న రైతులకు మద్దతుగా హైద్రాబాద్‌లో నిజాం కాలేజ్ చౌరస్తా నుండి నెక్లస్ రోడ్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొను చున్నారన్నారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో తెలిపారు.

## డిఎస్‌పికి ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల సత్కారం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



నల్లగొండ డిఎస్‌పిగా ఇటీవల బాధ్యతలను చేపట్టిన కొలను శివరాం రెడ్డిని మంగళవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్‌పిని శాలువాతో సత్కరించి, సేవాసంస్థ సభ్యులను ఆయనకు పరిచయం చేశారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బోయిన మహేష్, గిరి, రాజు, ఎల్లాచారి, లెనిన్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యా యులుగా, అనధికారులుగా బాధ్యతలు నిర్వర్తించారు. హెచ్‌ఎంగా సూర్యతేజ, కలెక్టర్‌గా ప్రణీత, జిల్లా విద్యాధికారిగా అన్వేష్, ఎంపిడివోగా రితిక, మండల విధ్యాధికారిగా సంజనతో పాటు పలువురు ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి బోధించి తమ పాత్రలను చక్కగా పోషించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోపాధ్యాయులు పి. చంద్రయ్య బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినీలు శాంతకుమారి, గోపగోని శ్రావణి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకై ప్రత్యేక ఏర్పాట్లు

**కోదాడ రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో కోదాడ డిపో పరిధిలో విద్యార్థులకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయడం జరిగిందని కోదాడ డిపో మేనేజర్ డి.శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలు ఆధార్ కార్డు చూపించి పరీక్ష కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణం చేయవచ్చున్నారు. సబ్సిడీ పాస్ కలిగిన బాలురు ఉచితంగా పరీక్ష కేంద్రం వరకు ప్రయాణించవచ్చున్నారు. ఎటువంటి సబ్సిడీలేని విద్యార్థులు సాధారణ చార్జి చెల్లించి ప్రయాణించవచ్చని, ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోని సురక్షితంగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

## 5 లక్షల ఎల్‌ఓసి అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన షేక్ వజీర్ తండ్రి గుండెపోటుతో బాధపడుతూ హైద్రాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వైద్యులు ఆయనకు బైపాస్ సర్జరీ చేయాలని తెలుపగా వారి పేదరికానికి అది చాలా ఎక్కువ మొత్తమని ఈ విషయాన్ని గ్రామ ఆపద్ధర్మ సర్పంచ్ నూకల శంకర్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి వజీర్ తండ్రికి 5 లక్షల ఎల్‌ఓసిని మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు కొరివి శివరాం, ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు గద్దగూటి యాదగిరి , మలిదశ ఉద్యకారుడు కొత్తపేట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న సంత్ సేవాలాల్ 285వ జయంతి ఉత్సవ వేడుక

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదీన ఉదయం గడియారం సెంటర్లో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ వమారాజ్ 285వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా బంజారా సంఘం జిల్లా గిరిజన అధ్యక్షులు ఆంగోతు ప్రవీణ్ నాయక్ తెలిపారు.మంగళవారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజన ఉద్యోగులు నాయకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.విలేకరుల సమావేశంలో కార్మిక సంఘం అధ్యక్షులు కేళవత్ నగేష్ నాయక్, లీగల్ అడ్వైజర్ రమావత్ నాగార్జున నాయక్, మత్స్యశాఖ లకావత్ రవి నాయక్, మాజి సర్పంచ్ నరసింహ నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అంగోతు విజయ్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి రమావత్ సక్రునాయక్, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన బ్రహ్మోత్సవాలు

వైభవంగా గ్రామోత్సవం





**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త;** ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఈ నెల 22 నుండి ప్రారంభ మయిన దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం గ్రామోత్స వంతో ముగిసినవి. గోపలాయిపల్లి గ్రామంలో గ్రామస్తుల భక్తిశ్రద్ధలతో గ్రామంలో స్వామి అమ్మవార్లకు స్వాగతం పలికి హారతులు ఇచ్చి కొలుచు కున్నారు. ప్రత్యేక అలంకారంతో కూడిన వాహనంపై స్వామి అమ్మవార్లు వేంచేసి గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగారు.కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజజేశ్వరీ దంపతులు, కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.




## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ కమిటీ ఎన్నిక

చిట్యాల, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం మత్స్యశాఖ సొసైటీ ఎన్నికలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మత్స్యశాఖ ఎలక్షన్ అధికారి శరత్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన సొసైటీ ఎన్నికలో రెండవ సారి అధ్యక్షునిగా నూతి సైదులు ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నూతి లింగస్వామి ముదిరాజ్ కార్యదర్శులుగా నూతి పెద్ద లింగస్వామి ముదిరాజ్ డైరక్టర్లుగా నూతి రామలింగం ముదిరాజ్, నూతి చంద్రయ్య ముదిరాజ్, నూతిమహాలింగం ముదిరాజ్, నూతి శ్రీహరి ముదిరాజ్, నూతి అశోక్ ముదిరాజ్, నూతి శ్రీను ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువా, పూలమాలతో సన్మానించారు.

## కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి

చిట్యాల, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులను కాల్చి చంపుతున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహులు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యానర్‌తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. శాంతియూతంగా ఆందోళన చేస్తున్న రైతులను కాల్పులు జరిపి చిత్రహింసలకు గురి చేస్తూ, దాడులకు, దౌర్జన్యాలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, గుడిసె లక్ష్మినారాయణ, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నారబోయిన శ్రీనివాసులు, మేడి పాపయ్య, అక్కెనపల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఐ నాగరాజుకు ప్యాక్స్ చైర్మన్ సత్కారం



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నార్కట్‌పల్లి నూతన సిఐగా ఇటీవల బాధ్యతలు స్వీక రించిన నాగరాజును మండలం లోని వెలిమినేడు గ్రామానికి చెందిన ప్యాక్స్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసంద ర్భంగా ఎస్ఐను శాలువాతో సత్కరించి, శుభా కాంక్షలు తెలిపారు. గ్రామాలలో జరుగుతున్న దొంగ తనాలను అరికట్టాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# రేపటి ఎన్నికల్లో గెలిచేది బీజేపీ : బూర నర్సయ్య గౌడ్

**శాలిగౌరారం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఒద రోజుల లోపే ఫయిల్ అయ్యిందని, బీఆర్ఎస్ పార్టీ రద్దయిన నోటని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మంగమ్మ గూడెంలోని శివ గంగ ఆలయంలో పంచమ వార్షికోత్సవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పెంబళ్ల బిక్షం, చీమల ఐలయ్యకు విరాళం అందజేశారు. అనంతరం శాలిగౌరారం మండల కేంద్రంలో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అలివికాని హామీలిచ్చి రాష్ట్ర ఖజానను నిర్వీర్యం చేశాయన్నారు. ప్రస్తుతం చిల్లి గవ్వ లేదని, ఇప్పటికే కరువు, కరెంట్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెంచిన పెన్షన్లు



అమలు చేయకపోవడంతో పాటు రైతు భరోసాలో 15వేలు ఇస్తామని చెప్పి 2 ఎకరాలలోపే వేయడంతో రైతులు ఆందోళన చెందు తున్నారన్నారు. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు పట్టపగలే చుక్కలు చూపిస్తారన్నారు. బీఆర్ఎసన పార్టీకి ఓటు వేస్తే తెలంగాణకు నష్టం కాంగ్రెస్‌కు లాభమని మళ్ళీ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తున్నందున ప్రతి ఒక్కరూ బీజేపీకే ఓటు వేయాలని కోరారు. శాలిగౌరారం మండలంలో రోడ్లు ఆధ్వన్నగా ఉన్నాయని, బస్సులు లేవని, స్థానిక ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. తాను భువనగిరి నుంచి పోటీ చేసి గెలిస్తే ఈ ప్రాంతానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేయడంతో పాటు పార్టీని కూడా పటిష్టంగా చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, మండల అధ్యక్షులు జమ్ము రమేష్, గిరిగాని యాదగిరి, అల్లే రాములు, షేక్ సయ్యద్, తోట వినోద్‌కుమార్, భూపతివేణు, తోట యాదగిరి, తుల వెంకటేశ్వర్లు, బోడ రాజు, చాడ శ్యామ్ సుందర్ రెడ్డి, కత్తుల వెంకన్న, మాదగోని నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:** అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ పాల్గోన్నారు. ఈసంద ర్భంగా అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఖయన వెంట దేవస్థాన చైర్మన్ మిట్టపల్లి వెంకన్న, మాజీ చైర్మన్ మేడి ఏడుకొండలు,ఏవో నాగిరెడ్డి, ఎస్.కె. సైదా, వినయ్, యాదయ్య, మురళి, నాగేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**డిండి, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు వెల్లడించారు. ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం డిండి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న దేవరకొండ మండలంలోని చింతబావితండా నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా చెర్కుపల్లి వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా టియూడబ్ల్యుజే(ఐజేయు) 2024 డైరీ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమారన, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాం ఆధ్వ ర్యంలో నూతన టియూడబ్ల్యుజే(ఐజేయు) డైరీని జయశంకర్ భూపా లపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరేలు ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా జిల్లా డిపిఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రావుకు ఐజేయు సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లాలో వివిధ పత్రికల్లో, ఛానెల్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి పది గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఐజేయు నాయకులు కోరగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సానుకూలంగా స్పందించాలరిన ఐజేయు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టియూడబ్ల్యుజే(ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల



శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ ఆయదవ్, సీనీయర్ జర్నలిస్ట్ సమ్మయ్య గౌడ్, శనిగరం లక్ష్మణ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సాంభయ్య, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, రజనీకాంత్, సంతోష్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, మల్లయ్య, రమేష్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శివ స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సన్నిదానంలో మంగళవారం కొండా వెంకటేశం-పద్మావతి, వైష్ణవి, వైభవ్, భాగ్యమ్మ, యాదద్మ, ఇందిరమ్మలు ప్రత్యేక పూజల అనంతరం శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. ఈ కార యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, కారింగు రాములు, బాతరాజు వెంకటరమణ, దోటి రమేష్, వీరమల్ల దాసు, నర్సింహా, రమేష్, సాయి, నర్సింహా, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ, శివ స్వాములు తదితరులున్నారు.

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్



**మోత్కూర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :** మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించక అనేక తప్పిదాలు జరిగాయని, కనీసం నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం అయిన పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, సురేష్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**మాడ్గులపల్లి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**



మాడ్గులపల్లి మందలం పాములపాడు గ్రామానికి చెందిన నంద్యాల శ్రీనివాస్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్

**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :** నేటి (బుధవారం) నుంచి ఇంటర్మీ డియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసు లోనికి రానివ్వకుండా, ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంత వాతా వరణంలో పరీక్షలు వ్రాయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి మంగళ వారం ఒక ప్రక టనలో బెస్ట్ ఆఫ్ లక్ తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మీ భవిష్యత్‌కు కీలకమైన మలుపు ఇదేనని, పరీక్షా హాల్‌కు సకాలంలో చేరుకోని ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, మీ లక్ష్యం దరికి తప్పకుండా చేరుస్తుందని తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న శ్రీరాంరెడ్డి

**వేములపల్లి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి అని రావుల పెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తరికొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన సాగర్ల వెంకన్న మల్లేశ్వరి దంపతుల కుమార్తె సింధు వివాహం సందర్భంగా రావులపెంట ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి అందిస్తున్న శ్రీరామకళ్యాన కనుకను బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు పసుల రమేష్, విద్యా కమిటీ మాజీ చైర్మన్‌లు ఉత్తర్ల వెంకన్న, రావుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ సబ్సిడి, విద్యుత్ పథకాలు అమలు

*మహబూబాబాద్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త*

గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీల మేరకు మంగళవారం గ్యాస్ సబ్సిడి, విద్యుత్ పథకాలను అమలు చేసినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ తెలిపారు. హైద్రాబాద్‌లోని చేవెళ్లలో సభ కాంగ్రెస్ పార్టీ రెండు గ్యారెంటిల అమలు సంద ర్భంగా నిర్వహించిన ముఖ్యమంత్రి సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. హైద్రాబాద్ నుండి ఫోన్‌లో ద్వారా మాట్లాడుతూ ఇచ్చిన మాటమీద నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ రెండు గ్యారెంటిలతో మొత్తంగా నాలుగు గ్యారెంటిలు అమలు చేశామని పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామిలను అమలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్‌పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఈ పథకాలు



అందేలా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయా లన్నారు. కాంగ్రెస్ ప్రజల పార్టీ అని నిత్యం ప్రజా సమస్య లపైనే దృష్టిపెడు తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన రెండు గ్యారెంటిలను కూడా అమలు చేస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషిచేస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆధ రించాలని తద్వారా నియోజక వర్గంలో మరింత అభివృద్ధి జరుగు తుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆహర్నిశలు కృషిచే స్తామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# జనగామ విద్యార్థులు పదిఫలితాల్లో సత్తా చాటాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :*

విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటాలని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జిల్లాకేంద్రంలోని పలుపాఠశాలల్లో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి జనగామ పట్టణంలోని ఏబీవీ హైస్కూల్, ప్రెస్టన్ ఇన్స్టి ట్యూట్, జడ్పీహెచ్‌ఎస్(బి), జనగామ ప్రభుత్వ పాఠశాల, జడ్పీఎస్ఎస్(జి) జనగామ పాఠశాల లోని 179మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్, పెన్సిళ్లు, హాల్ టికెట్ కవర్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనం తరం చైర్‌పర్సన్ మాట్లా డుతూ ప్రతీ విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉజ్వల మైన భవిష్యత్‌కోసం బంగారు బాటలు వేసు కోవాలని తెలిపారు. అలాగే ప్రతీ విద్యార్థి తల్లి దండ్రులు తమతమ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకు నేందుకు ప్రోత్స హించా లని అన్నారు. చెడు వ్యసనాలకు అల వాటు కాకుండా ప్రతీక్షణం వారిపై ఓ కన్నేసి ఉంచా లని అన్నారు. వార్షిక పరీక్షలు సమీ పిస్తున్న సమయంలో విద్యార్థులను టీవీలకు ఫోన్లకు సినిమాలకు విందులకు వినోదాలకు



దూరండా ఉంచాలని సూచించారు. కార్యక్ర మంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జి.ప్రేమల తారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రాజేందర్, బీఆర్‌ఎస్ నాయకులు రావెల రవి, అనిత, నీల రాంమనోహర్, నాగరాజు, తిప్పారపు విజయ్, శివ, చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### ఎమ్మెల్యే రామచంద్రునాయక్

*నర్సింహులపేట,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గాన్ని అదర్శవంతంగా తీర్చిదద్దడమే లక్ష్యమని ప్రభుత్వ విఫ్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిపెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చు తుందన్నారు. నియోజకవర్గాన్ని సంక్షేమం,అభివృద్దిలో ముందుకు తీసుకెళ్తామన్నారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు :

మండలంలోని ఉమ్మడి ముంగిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని లాలి



తండాకు చెందిన బాబురావు ఆధ్వర్యంలో సుమారు 50మంది బిఅర్‌ఎస్ పార్టీకి రాజీనామ చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్ధం పుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ శ్రీనివాస్, ఈఓపిఅర్‌డి సోంమ్లా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, ఎస్టీసెల్ అధ్యక్షులు దసురు నాయక్,నాయకులు రఫీ, సీతారాములు, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి,సోమిరెడ్డి,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాయాలి

### ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలకు హాజరు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ కోరారు. ఆయన మంగళవారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఈనెల 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన జూనియర్ కళాశాలల నుండి ప్రథమ సంవత్సరానికి 4560 మంది, ద్వితయ సంవత్సరానికి 4909 మంది మొత్తం 9469 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇందులో 2455 మంది వృత్తివిద్యా కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉన్నారన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కొరకు 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. ఈ పరీక్షా కేంద్రాల్లో 250 మంది ఇన్విజిలేటర్లుగా తమ విధులు నిర్వహిస్తారని, సిట్టింగ్ స్క్వాడ్స్ రెండు, ప్లైయింగ్ స్క్వాడ్ ఒకటి పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తుందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా కేంద్రంలోకి అనుమతించబోరన్నారు. హాల్ టికెట్స్ అందని విద్యార్థులు ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, విద్యార్థి ఫోటో, సంతకం, సబ్జెక్ట్, గ్రూప్, సెకండ్ లాంగ్వేజ్ మొదలైన వాటిలో తప్పులుంటే తమను సంప్రదించా లన్నారు. హాల్ టికెట్లపైన సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. విద్యార్థుల నిర్ధేశించిన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలని సత్యనారాయణ కోరారు.



**గూడూరు కేంద్రంలో 415 మంది విద్యార్థులు....**

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 415 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు సూపరిండెంట్ సుమన్ తెలిపారు. మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల కళాశాల, బ్రాహ్మణపల్లి కెజిబివి కళాశాల, మర్రిమిట్ట జ్యోతిబా పూలే కళాశాలల నుండి ప్రథమ సంవత్సరానికి 228 మంది, ద్వితీయ సంవత్సరానికి 187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో

# రైతుకు ఎంతో మేలు

*మరిపెడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త*



ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో రైతు కేశబోయిన రవి ఆయిల్‌ఫామ్ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందన్నారు. రవాణా ఖర్చులతో పాటు క్రిమిసంహారక మందుల ఖర్చులు తగ్గుతాయన్నారు. ప్రతి ఒక్క రైతు ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారించాలని యాజమాన్య పద్ధతులతో వ్యవసాయం చేసినట్లైతే అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ పరిశీలనలో డోర్నకల్ నియోజకవర్గ ఉద్యానవనశాఖ అధికారి అనిత, భవాని ప్రసాద్, ప్రసాద్‌బాబు, నాగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని

# విజయవంతం చేయాలి

*మరిపెడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త*



నేడు మరిపెడ ఎంపిడివో కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న సద్గురు సంత్ సేవా లాల్ మహరాజ్ జయంతి ఉత్స వాన్ని గిరిజనులతో పాటు కులాలకు అతీతంగా ప్రజలు, నాయకులు, కార్య కర్తలు, విద్యా వంతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లా డుతూ సేవాలాల్ మహరాజ్ 285వ ఉత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన సంత్‌సేవాలాల్ సేవలను గిరిజనులు ఎన్నటికి మరచిపోరన్నారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు అప్జల్, కాలం రవీందర్‌రెడ్డి, ఎండి. తాజుద్దిన్, ఎండి అజీజ్, సాయి, ఐలమల్లు, రవి, సురేష్, షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఏజీపీగా రాధా సందీప్తిరెడ్డి

*ప్రభాతవార్త, వరంగల్ :*

హైదరాబాద్ హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ)గా హనుమకొండ సుబేదారికి చెందిన కట్టా రాధా సందీప్తిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జీవో విడుదల చేసింది. ఈ పదవిలో ఆమె మూడు సంవత్సరాల పాటు ఉంటారు. బీటెక్ పూర్తి చేసిన సందీప్తిరెడ్డి ఎల్ఎల్ఎం క్రిమినల్ లాలో ఆమె గోల్డ్ మోడల్ సాధించింది.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి

# తీవ్ర గాయాలు

*నడికూడ,ప్రభతావార్త:*

పరకాల హుజురాబాద్ ప్రధాన రహదారిలో నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామ సమీపం వద్ద జరిగిన బైక్,స్కూల్ వ్యాన్ ప్రమాదంలో నడికూడ మండల కేంద్రానికి చెందిన బియ్యాల ప్రశాంత్ అనే యువకుడికి తీవ్ర గాయాలై హస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు.స్తానికులు,గ్రామస్తుల వివరాల ప్రకారం ప్రశాంత్ హుజురాబాద్ వైపుకు వెళ్తున్న క్రమంలో స్కూల్ వ్యాన్‌కు వెనకాల డీకొనడంతో తీవ్ర గాయాలు కాగా పరిస్తితి విషమంగా ఉండడంతో వెంటనే హస్పటల్‌కు తరలించారు.ప్రస్తుతం హన్మకొండలోని ప్రైవేట్ హస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు.

# సాగునీటిని విడుదల చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

*గుండాల, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

తలాపున్నే రిజర్వాయర్ ఉన్నప్పటికీ సాగునీరు అందక అన్నదాతలు అన్నమో రామచంద్ర అంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర ఆరోపించారు. మంగళవారం ఆయన సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించి తహసిల్దార్ జల కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన కాలువలకు సక్రమంగా సీసీ చేయకపోవడంతో తీసిన కాలువలు బొందలుగా మారుతున్నాయని ఆయన ఆరోపించారు. అన్నదాతల కడగండ్లు తీర్చేందుకు సంబంధిత అధికారులు స్పందించి సకాలంలో సాగునీటిని విడుదల చేయకపోతే సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేసి, గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్




చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల రైతు సంఘం నాయకులు అక్తార్ పాష, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పుల కొమురయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బి.శ్రీను, మండల కార్యవర్గ సభ్యులు జి.వెంకన్న, జోసెఫ్, స్వామి సత్యనారాయణ, చారి, బిక్షం, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

*వలిగొండ, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం మండల కార్యాలయంలో మద్దెల రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో బునాది గాని కాలువలో నీరు లేకపోవడం వల్ల దానిపై ఆధారపడ్డ సుమారు 10 గ్రామాల్లో వరి పంటను సాగు చేస్తున్న రైతులు నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోతున్న రైతులందరినీ ఆదుకోవాలని, మరొకవైపున నీరు సక్రమంగా లేకపోవడంతో మోటార్లు కాలిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులందరినీ గుర్తించి ఎకరానికి రూ.20వేలు ఇచ్చి ఆదుకోవాలని, బీబీనగర్ ముక్త అనంతారం గ్రామం వద్ద మూసి నీటిని బునాది గాని కాలువలోకి మళ్లించి పొట్ట దశలో ఉన్న పంటాలను కాపాడాలని, కరెంటు కోతలు లేకుండా 9 గంటల కరెంటును ఇవ్వాలని డిమాండ్ చశ్త్రారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెడుతున్న మోడీ



బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, తుర్కపల్లి సురేందర్, కల్లూరి రామచందర్, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలి

**-ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**

*వలిగొండ, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

ఎన్‌పీఆర్‌డీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ మండలంలోని టౌన్ హెడ్ కోటర్‌లో మార్కెట్ చర్చి కాలనీ నమిలి కాల్వ గ్రామంలో జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు ఇస్తామని పొందుపరచడం జరిగిందని, ఈ హామీని వెంటనే నెరవేర్చాలని, అదేవిధంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని, ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల




అధ్యక్షులు ఎర్ర బజార్ జిల్లా నాయకులు బర్ల పార్వతి, జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య, దక్షిరాలు మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ, కార్యదర్శి ఎదురుగుట్ల రవి, ఏ.అంజమ్మ, ఏ.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు నరేష్‌పై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మాదిగలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం**

**-ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**-ఎంఎస్‌పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ**

*రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకుడు ఇంజ నరేష్‌పై ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయంగా ఎదుగుతున్న అంశంపై ఓర్వలేక అక్కసుతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడికి గురైన ఇంజ నరేష్ ఇంటి వద్ద దండోరా బృందం మంగళవారం పరామర్శించారు. రాజాపేట మండల పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వ్యక్తులపై అట్రాసిటి చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆందోళన చెపడుతామని, దళితులపై దాడి చేస్తే దండోరా చూస్తూ ఊరుకోదని, దళితుల చిన్న చూపు చూసే వ్యక్తుల గుండెల్లో గుబుల రేపుతామని, ఏ పార్టీలో ఉన్న జాతీ పరంగా ఐక్యంగా సాగుతామని, మాదిగ జాతీ బిడ్డలకు ఏ చిన్న ఆపద వచ్చిన దండోరా నిత్యం తోడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, జిల్లా నాయకుడు, దండోరా మండల ఇంచార్జి ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, జిల్లా నాయకులు భూదిద జానీ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజా మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామగళ్ళ శ్రీనివాస్ మాదిగ, పెద్దోళ్ల ప్రభాకర్ మాదిగ, కోయ బాలరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.






## మహిళ మెడలోంచి గొలుసు అపహరణ

*ఆలేరు, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*



కాలకృత్యాలు తీర్చుకుని వస్తున్న మహిళ మెడలోంచి బంగారు గొలుసును గుర్తు తెలియని తెంచుకుపోయిన సంఘటన మంగళవారం ఉదయం ఆలేరులో జరిగింది. స్థానిక 10వ వార్డుకు చెందిన ఎగ్గిడి సిద్ధమ్మ వేకువ జామున 5 గంటల సమయంలో ఇంటి ఆవరణలోని బాత్ రూమ్‌లో కాలకృత్యాలు తీర్చుకుని బయటకు వచ్చిన క్రమంలో అక్కడ మాటు వేసిన వ్యక్తి ఆమె మెడలోంచి మూడు తులాల బంగారు గొలుసును లాక్కుపోయాడు. మొదట్లో తన భర్త కొడుతున్నాడని భావించిన సిద్ధమ్మ, క్షణాల్లో అసలు విషయం గుర్తెరిగి ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. దొంగ పారిపోయాడు. ఆమె అరుపులకు భర్త సాయిమల్లయ్య బయటకు వచ్చి దొంగను వెంబడించినా ఫలితం లేక పోయింది. దొంగ సమీపంలోని దినేష్ ర్డెన్స్ వైపు ముళ్ల పొదల్లోకి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.వెంకటశ్రీను చెప్పారు.

## కాంగ్రెస్‌లో చేరిన మోతే పిచ్చిరెడ్డి పూలమ్మ దంపతులు

*ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*



రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆల్డా చైర్మన్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ మోతే పిచ్చిరెడ్డి పూలమ్మ దంపతులు చేరారు. టి.రేపాక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ గడ్డమీది ఆదినారాయణ గౌడ్, కూరేళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పారీ ర్టీ సీనియర్ నాయకులు తదితరులను మంత్రి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి, మండల పార్టీ యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, కాంగ్రెస్ నాయకులు మోతే నవీన్ రెడ్డి, ముద్దసాని సిద్ధులు, కందడి అన్నంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ఎత్తుకెళుతున్నారన్న అనుమానంతో ఇద్దరిని బంధించిన గ్రామస్తులు

*వలిగొండ, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

పిల్లలను ఎత్తుకెళుతున్నారన్న అనుమానంతో మంగళవారం మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఇద్దరి వ్యక్తులను గ్రామస్తులు దేహశుద్ధి చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో బంధించి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని వారిని అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపిన వివరాల కర్నూలు జిల్లాకు చెందిన ఇప్పె ముత్యాలు, అతని భార్య మంగలు కులం బెడబుడిగ జంగాలు, వీరు మదర్ ల్యాండ్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో ఉన్న ఓల్డ్ ఎజ్ హోమ్ పర్ అర్వన్స్ అన్ సంస్థ కోసం విరాలాల సేకరణ కోసం ఊర్లు తిరుగుతూ జీవనం సాగిస్తున్నట్లు తెలపడంతో వారిని తహసిల్దార్‌కు బైండోవర్ చేయడం జరిగినట్లు తెలిపారు.

# రూ.72కోట్లతో మున్సిపల్ బడ్జెట్ అమోదం

## మున్సిపల్ చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.72.52 కోట్ల మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ సభ్యులు అమోదం తెలిపారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పట్టణంలో సుమారు 22వేల ఇండ్లు, 2147 వ్యాపార భవనాలు, 1588 మిశ్రమ భవనాలు ఉన్నాయని, వీటి ద్వారా 9.33కోట్లు అస్థి పన్ను వసూలు అవుతుందని తెలిపారు. నాన్‌టాక్స్‌రూపంలో 10.51 కోట్లు అదాయం వస్తుందని, డిపాజిట్ల ద్వారా 33లక్షల అదాయం సమకూరుతుందని, మొత్తంగా 20.17కోట్లు అదాయం వస్తున్నట్లు నివేదికలు చూపించారు. దానికి సమానంగా కూడా ఖర్చు అవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా జీతాల కోసం 9.62 కోట్లు, గ్రీనరీ నిర్వహణ కరెంట్, ఇతర చార్జీలు కింద 15.16 కోట్లు ఖర్చు అవుతుందని చూపారు. వీటితో పాటు అదనంగా ప్రతి ఏడాది 1.34 కోట్లు జనరల్ ఫండ్ ద్వారా ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ మహమ్మద్ యూసుఫ్‌లు పేర్కొన్నారు. రాబోయే వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని పలువురు కౌన్సిలర్లు సూచించారు. వార్డులకు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. పారిశుద్యాన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. కౌన్సిలర్లు, అయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## బిసిల రిజర్వేషన్ 50 శాతానికి పెంచాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచడాన్ని స్వాగతిస్తున్నామని, గిరిజనులకు పెంచిన మాదిరిగానే బిసిలకు కూడా రిజర్వేషన్ శాతం పెంచాలని, బిసిలకు ఉన్న 29శాతం రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

# కమనీయం..రమణీయం..కన్నుల పండుగ..

## -గోగువారిగూడెంలో కొనసాగుతున్న విగ్రహా ప్రతిష్ట పూజలు

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



ఊరంతా సంబరాలతో ధార్మిక కల ఉట్టిపడేలా శోభాయమానంగా పండుగ కలను సంతరించుకుంది. ఎ దేవం డితులు బ్రహ్మశ్రీ తాటి పాముల నరిసింహమూర్తి, పుల్లాభట్ల శివరామశర్మల అధ్వర్యంలో ఈనెల 26 నుండి 29 వరకు నిర్వహించే శ్రీ కనకదుర్గా మహాలక్ష్మి, మహాసరస్వతి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహ సహిత జీవధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి వేదికైంది మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం. వేడుకల్లో భాగంగా మంగళవారం గ్రామ ప్రదక్షణ, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వరపూజ, పుణ్యావచనం, దీక్షాధారణ, అఖండ స్థాపన తదితర పూజాదికార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నిర్వాహకులు, పుణ్యదంపతులు హోమగుండాల ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఆలయ కమిటి నిర్వహకులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కనకదుర్గా ఆలయానికి పలు గ్రామాలకు చెందిన ప్రజలు, బంధువులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. గ్రామంలో మహిళలు వేసిన కోలాటం పలువురిని అకట్టుకున్నాయి.



## హైకోర్టులో ఏజిపిలుగా హుజూర్‌నగర్‌వాసులు నియామకం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*





రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన 44 మంది అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాదుల జాబితాలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన లచ్చుమల్ల నాగేశ్వరరావు కుమారుడు లచ్చుమల్ల సందీప్‌కుమార్, దారా ప్రకాష్ కుమార్తె హరితకిరణ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము ఏజిపిలుగా నియామకం కావడానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, పట్టణ ప్రముఖులు, స్నేహితులు వారికి అభినందనలు తెలిపారు.

# నేడు ఇంటర్ పరీక్షలు ప్రారంభం.. నిమిషం అలస్యమైయితే..అనుమతించం

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్ల నడుమ, సిసి కెమెరాల నిఘాలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. ఒక్క నిమిషం అలస్యమైయితే పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించారని ఇంటర్‌బోర్డు అధికారుల నిబంధనలు అమలు చేసిన విషయం విధితమే. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని పరీక్ష కేంద్రాల సిఎస్‌లు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల, చర్చిరోడ్డులోని కెవిఎన్, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత(కెవిఎన్‌బాలికల) కళాశాల, సినాప్స్ జూనియర్ కళాశాల, గౌతమి జూనియర్‌కళాశాల, సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్‌కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్‌సూపరింటెండెంట్‌తో పాటు ఒక డిపార్ట్‌మెంట్ అఫీసర్, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున అధికారులను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయం వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.



## ఘనంగా శ్రీకృష్ణ దేవాలయంలో గణపతి పూజ

*నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త*



నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనిలో గల శ్రీ శ్రీకృష్ణ దేవాలయం నందు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కాశీ శివలింగం ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుప్రభాత సేవ, కలశ తీర్థం, గో వృషభ పూజ, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసం, మంత్రపుష్పం, తీర్థ గోష్ఠి, సాయంకాల వేళ మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పురోహితులు ఘనంగా నిర్వహించారు ఆలయ చైర్మన్ మారం అంజిరెడ్డి, ఆలయ ప్రధానార్చకులు బాల బ్రహ్మానంద శర్మ, కోట నాగరాజు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకానికి అర్హులైన వారందరికి ఉచిత విద్యుత్

### ..మిర్యాలగూడ డివిజన్‌లో 63శాతం అర్హులు..

### -మిర్యాలగూడ డిఈ వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

గృహ జ్యోతిపథకం మిర్యాలగూడ డివిజన్‌లో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు మిర్యాలగూడ విద్యుత్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం అయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 13 మండలాల్లో 1,33,674 మంది విద్యుత్ గృహ వినియోగదారులు ఉన్నారని, అందులో అహారభద్రత రేషన్‌కార్డులు అదార్ నెంబర్ లింక్ చేసుకొని డివిజన్ వ్యాప్తంగా 84,220మంది(63శాతం) గృహవినియోగదారులు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా గృహజ్యోతి పథకం కింద రేషన్ కార్డు ఉన్న వారికి నెలకు 200 యూనిట్ ఉచిత విద్యుత్ పొందనున్న వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ ఒన్‌టౌన్‌లో 25,934 మంది గృహవినియోగదారులు ఉండగా 12,729 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారు. మిర్యాలగూడ టౌన్-2 పరిధిలో 14,760 మంది గృహ వినియోగదారులు ఉండగా 9,075 మంది గృహ వినియోగదారులు ఉచిత ప్రయోజనం పొందేందుకు అర్హులన్నారు. మిర్యాలగూడ మండలంలో 15,669 గృహ వినియోగదారులు ఉండగా 11623 మంది వినియోగదారులు ఉచిత ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. గృహలక్ష్మి పథకం ఇండ్లలో కిరాయి ఉన్న వారికి కూడా గృహజ్యోతి వర్తిస్తుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా విద్యుత్‌కు కొదవలేదని నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయకుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాలలో వందశాతం సిసి రోడ్లు

పాలకీడు ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

జిల్లా మంత్రి, స్థానిక శాసనసభ్యులు, కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పాలకవీడు మండలంలోని అన్ని గ్రామాలలో 100శాతం సిసి రోడ్లు నిర్మి స్తామని పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్ అన్నారు. మంగళవారం మండలంలోని గుడుగుండ్లపాలెం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నుండి మంజూరైన రూ.10లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌నాయక్‌తో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలకవీడు మండలానికి ఇప్పటికే రూ.3 కోట్లకుపైగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కోరిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు



మాలోతు మోతీలాల్‌నాయక్, ఎంపిటిసి దొంగల వెంకటయ్య, నాయకులు మునగాల భాస్కర్‌రెడ్డి, బోగాల చం ద్రారెడ్డి, మునగాల రామానుజన్‌రెడ్డి, దిద్దకుంట్ల రమేష్‌రెడ్డి, మునుగోటి మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

మఠంపల్లి ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)



గ్రామంలో నెలకొని ఉన్న పలు విద్యుత్ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని మంగళవారం మండలంలోని రఘునాథపాలెం గ్రామకాంగ్రెస్ నాయకులు విద్యుత్ ఏఈ హరీష్‌రెడ్డికి విన్నవించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ఏమున్నాయో తెలుసుకునేందుకు వచ్చిన ఏఈకి నాయకులు సమస్యలు విన్నవించా. వెంటనే పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. గ్రామంలోని కొన్ని ప్రాంతాలలో లోవోల్టేజి సమస్య తదితర అంశాలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జమి, నిజాముద్దీన్, భద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్షేత్రపాలకునికి పంచామృతాభిషేకం



హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మివేణుగోపాలస్వామివారి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారి పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శాలిగౌరారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా అజారుద్దీన్

శాలిగౌరారం,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త) :



శాలిగౌరారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా(ఆర్ఐ) ఎండి.అజారుద్దీన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నల్గొండ ఆర్‌డిఓ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. శాలిగౌరారం మండలానికి రెండవ ఆర్ఐగా బదిలీపై వచ్చారు.

# చేనేత పథకాలు యదావిధిగా కొనసాగించాలి

మోత్కూర్,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త) :

గత ప్రభుత్వం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం, చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టిందని, కానీ వాటి అమలులో ప్రస్తుత ప్రభుత్వం తాత్సర్యం చేయడంతో పెరిగిన నూలు, రంగుల ధరలతో చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుకు గురైతున్నారని, వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపడతామని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత నాయకులు కొక్కుల సత్యనారాయణ, పెండెం రాజారాం, పసునూరి నారాయణ, జిల్లా సత్తయ్య, రెగోటి పరుషరాములు, పోచం శ్రీనివాస్, కస్తూరి సంజీవ, కర్నాటి శ్రీరంగం, పసునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేయాలి

శాలిగౌరారం,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త) :

గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తామని డీడీలు కట్టించుకుని ఇంతవరకు డిడిలు కట్టిన వారికి గొర్రెలు పంపిణీ చేయకుండా గొల్ల కురుమ బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇంతవరకు గొల్ల కురుమల గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. డీడీలు కట్టిన వారికి, రెండవ విడత గొర్రెలు పంపిణీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేయాలని జిల్లా కురుమ సంఘం తరపున డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే, గొర్రెల పంపిణీపై ప్రభుత్వానికి విన్నవించిన ఎలాంటి ప్రభుత్వ స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం ప్రభుత్వం వెంటనే స్పందించి గొల్ల కురుమల మీద ఏమాత్రం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్న ఈ ప్రభుత్వం వెంటనే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని నల్లగొండ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు జమ్ము రమేష్ విలేకరుల సమావేశంలో మంగళవారం తెలిపారు.

# ఎర్ర గణేష్ పార్థివ దేహానికి నివాళులు

శాలిగౌరారం,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త) :



శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన ఎర్ర గణేష్ గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి, వేముల అందీప్, పాదూరి శంకర్ రెడ్డి, బొమ్మగాని రవిలు గణేష్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేముల గోపినాథ్, వేముల భాస్కర్, వేముల జనార్ధన్, మజ్జురుద్దన్, కొత్తపల్లి సోమయ్య, బొంగు కృష్ణమూర్తి, అంబటి యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో భార్య, భార్య ప్రియుడు అరెస్ట్

- డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

మేళ్లచెరువు ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మండలకేంద్రమైన మేళ్లచెరువుకు చెందిన నేరేడుకంటి వీరకుమార్‌ను భార్య, భార్య ప్రియుడు కలిసి హత్య చేసిన కేసులో మృతుడు భార్య వీరకుమారిని, భార్య ప్రియుడు సైదా హుస్సేన్‌ను అరెస్ట్ చేశామని తెలిపారు. వీరకుమార్‌ను తామే హత్య చేశామని భార్య వీరకుమారి, భార్య ప్రియుడు సైదాహుస్సేన్ అంగీకరించారని తెలిపారు. హత్య కేసులో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నేరస్థులను గుర్తించిన సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లుతోపాటు పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సిఐరజితారెడ్డి, ఎస్ఐ పరమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని చేదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర మంగళవారం నాలుగో రోజుకు చేరాయి. ఉత్సవాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడులు చెల్లించి అదేవిధంగా తెలుగు రాష్ట్రాల కబడ్డీ క్రీడలు రెండవ రోజు కొనసాగుతున్నాయి. ఈ క్రీడలు క్రీడాకారులకు దేహ దారుఢ్యం మానసికోల్లాసం పెంపొందిస్తాయని ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి అన్నారు. చెట్ల ముకుందాపురం గ్రామంలో విగ్రహాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి,పిఎసియస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి,మాజీ సర్పంచ్లు పరెడ్డి సీతారాం రెడ్డి,రాయిరాల శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యడ్ల వెంకటరెడ్డి,పిఎసియస్ మాజీ వైస్ చైర్మన్ వరికల్లు శ్రీనివాస్, ఆలయ కమిటీ



వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ, కోశాధికారి జాల సైదులు, కార్యదర్శులు గొట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, నాయకులు బిజీగా గోపి, కీర్తి వెంకటరావు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, దొంతగాని రాంబాబు, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, మడ్డి అంజిబాబు, వెన్న సైదిరెడ్డి, గొట్టిపర్తి గోపయ్య, పందుల నాగరాజు, గొల్ల గోపుల గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబోలు బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చేదెళ్ళ గ్రామంలో శ్రీ లక్ష్మితిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాల సందర్భంగా మంగళవారం నల్లబోలు చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. జాతరకు విచ్చేసిన భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని తెలిపారు.అన్నిదానాలా కన్నా అన్నదానం గొప్పదని తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లబోలు వెంకటా ండ్డి,స ధాకర్‌రెడ్డి,రాఎ ఎవరెడ్డి,ప్రకాష్‌రె



డ్డి,లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,లింగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు

*రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కైలాసపురం కాచారంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వరనంయలో నాగుల పంచమి, బోనాల పండుగ, శ్రీ లక్ష్మీనారయణ స్వామి వారి కళ్యాణోత్సవం, శ్రీ గౌరీ రేణుక వాసవి మాతలకు లక్ష పుష్పార్చన కార్యక్రమాలను ఆలయ వార్షికోత్సవం, ట్రస్ట్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించగా ముగింపు కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వదించి అమ్మవారి చిత్రపటంతో శాలువాతో సత్కరించారు. అనంతరం సామూహిక భోజనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఏటా ఆలయ వార్షికోత్సవం కార్యక్రమాన్ని తప్పకుండా హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని ఉన్నట్లు, అప్పటినుండి తమకు మంచి కలగడంతో, ఆరోగ్యంగా ఉండడంతో ఆలయ దర్శనానికి వస్తున్నట్లు రాజాపేట మండల ఆర్యవైశ్యులు చెప్పారు. మహిమ గల కైలాసపురం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనంతో, ఆలయ అర్చకులు



వంగపల్లి అంజయ్య స్వామి ఆశీర్వచనం తమకెంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి, రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గంగిశెట్టి రాజు, ఇమ్మడి శ్రీనివాసులు, చెట్లపల్లి శ్రీధర్, బుడుమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాతలు నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు

**-అన్ని వర్గాల నుండి సోషల్ మీడియాలో అభినందనలు**

*రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1969-70 విద్యా సంవత్సరం విద్యార్థులు విద్యాబద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి మరోసారి ఆశీర్వాదం తీసుకొని తోటి స్నేహితులంతా కలిసి ఆనందంగా గడపడం పట్ల పలువురు ఆశ్చర్యం ఆనందం వ్యక్తం చూస్తూ స్ఫూర్తి ప్రదాతలుగా అభివర్ణించారు. మంగళవారం 1969-70 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితం అయినా వార్తను చదివి తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా ద్వారా, నేరుగా తెలియజేశారు. 54 సంవత్సరాల తర్వాత విద్య నేర్చుకున్న పాఠశాలలో కలిసి తమ అనుభూతులు పంచుకోవడం విద్య నేర్పిన గురువులతో ఆశీర్వాదం పొంది సత్కరించి తమ గురుభక్తిని చాటుకోవడం, మరణించిన తోటి స్నేహితులు, గురువలకు సంతాపం తెలపడం, సామూహికంగా భోజనాలు చేయడం, 54 సంవత్సరాల జీవన విధానం తోటి వారితో పంచుకోవడం అనేక మందికి ఆదర్శంగా ఉందన్నారు. రాజాపేట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ సర్పంచి సోమసాని రాజమల్లయ్య, తొలి మలి విడత ఉద్యమకారుడు



పుల్లంగారి సిద్దయ్య, రిటైర్డ్ క్రాఫ్ట్ టీచర్ ప్రభాకర్ చారి, డాక్టర్ భోగ జ్ఞానేందర్, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇలా నాలుగు తరాలకు చెందిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని కనులారా చూడాలని సమావేశంకు హాజరై ప్రశంసించారు. కార్యక్రమ విజయవంతానికి పూర్తిస్థాయి విద్యార్థులు, గురువులు హాజరయ్యేందుకు ఎంతో శ్రమించిన పూర్వ విద్యార్థులలో ఒకరైన రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్‌ను తోటి స్నేహితులు, గురువులు, ఇతరులు అభినందించారు.

## 18 మంది బైండోవర్

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

అమ్మనబోలు గ్రామ శివారులోని మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న అనుమానంతో అమ్మనబోలు గ్రామానికి చెందిన 18 మంది వ్యక్తులను నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి మండల తహశిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.




## సాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేయాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శేఖర్‌రావు**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*




సాగర్ ఎడమ కాలువకు సాగు, త్రాగునీరు వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిలా ్ల కార్యదర్శివర్గ సభ్యులు శేఖర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్లలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటి ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో సుమారు 1,50,000ఎకరాలభూమి వరినాట్లు వేశారని, అవి బోర్లు, బావుల ద్వారా రైతులు నాటువేయడం జరిగిందని ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు, బావులుఎండిపోయాయని తీరా పంట చేతికి వచ్చే దశలో పొలాలు ఎండిపోతున్నాయని ప్రభుత్వం రైతన్నల మీద కనికరం చూపి వెంటనే సాగర్ ఎడమ కాలువకు 15రోజుల పాటు నీరు వదిలి ఎండిపోతున్న పంటపొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలన్నారు. పరిస్తితి ఇట్లాగే కొనసాగితే రానున్న కాలంలో తాగునీటి ఎద్దడి వచ్చిప్రజలకు, పశువులకు తాగునీరు దొరికే పరిస్థితి ఉండదన్నారు. సాగర్ ఎడమకాలువ 15 రోజులు వదిలితే భూగర్భ జలాలను కాపాడుకోవచ ్చని కనీసం తాగునీటి ఎద్దడి లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాశ్, ఎడ్ల సైదులు, కుంకు తిరుపతయ్య, మొగిలిచర్ల రుద్రమ ్మ, నీలా రామ్మూర్తి, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం



స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వేషధారణలతో ఆనందోత్సాహాలతో పాల్గొని అలరించారు. హెచ్ఎంగా ఎం.శ్రీరామ్, డీఈవోగా ఎం.శివ, ఎంఈవోగా టి.విష్ణు, జాయింట్ కలెక్టర్‌గా రామ్‌చరణ్ తేజ, దీక్ష, వి.వర్షిత, సిర తదితరులు ఉపాధ్యాయుల పాత్రలలో ఉల్లాసంగా బోధించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు బట్టు మధు, ప్రధానోపాధ్యాయులు ఒగ్గ రమేష్, ఉపాధ్యాయులు కె.అన్నపూర్ణ, బి.విజయ, ఎం.భూదేవి, ఫాతిమ, శ్రీను పాల్గొన్నారు.

## వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, తమలపాకులతో అర ్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయండి

**- మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది...**
**- మనస్పూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేసిన కలెక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త: విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయండి... మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మనస్పూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. బుధవారం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థులకు విషెస్ తెలిపారు. ఉజ్వల భవిష్యత్తు పునాది చేసే ఈ పరీక్షలు మీరు ప్రశాంతంగా రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కావొద్దని, భయపడవద్దని, నిర్భయంగా, ధైర్యంగా పరీక్షలు రాయాలని అన్నారు. ఒత్తిడికి గురయ్యే విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు, భయాన్ని పోగొట్టేందుకు ప్రత్యేకంగా 14416 టెలీ మానస్ టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టెలీ మానస్‌కు కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సిలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు. టెలీ మానస్‌కు కాల్ చేస్తే నిపుణులైన మానసిక వైద్యులు ఉచిత కౌన్సిలింగ్ సేవలు అందిస్తారని చెప్పారు. అలాగే ఏదైనా సలహాలు, సూచనలు కోసం రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన 040-24601010, 040-24655027 నంబర్లకు కానీ, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన 7997994366, 8919961913, 9441817478 నంబర్లకు సంప్రదించాలని చెప్పారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండాచూడాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, అదే విధంగా విధులు నిర్వహించే సిబ్బంది, ఎవరికీ సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు.



## పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27 : పదోన్నతి బాధ్యతను మరింతగా పెంచుతుందని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్ వర్కుషాపు నందు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తున్నన ఏ గ్రేడ్ ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తి పరంగా పదోన్నతి పొందిన వారు సంస్థ పురోగతికి పాటుపడాలన్నారు. మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాలో పని చేస్తున్న మూడు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకుని దరఖాస్తు చేసుకున్న ఏ గ్రేడ్ ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని మౌఖిక, ప్రాక్టికల్ టెస్టులు పెట్టామని ఈ నెల 28న ఇంటర్వ్యూల ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆయా ఏరియాల అధికారులు జి.వెంకటమోహన్‌రావు, రవీందర్, దాసరి రాజశేఖర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, బుర్రా వెంకటేశ్వర్లు, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఇండియా - బంగ్లాదేశ్ ఫ్రెండ్‌సిప్ క్యాంప్‌లో సింగరేణి స్కాట్స్ అండ్ గైడ్స్





కొత్తగూడెం, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త: 2వ ఇండియా - బంగ్లాదేశ్ ఫ్రెండ్‌షిప్ క్యాంప్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున సింగరేణి స్కాట్స్ అండ్ గైడ్స్ ప్రాతినిధ్యం వహించినట్లు జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, బంగ్లాదేశ్ స్కౌట్స్ సంయుక్తంగా ఈ నెల 26 నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ జిల్లా కుర్సియాంగ్‌లో నిర్వహించే 2వ ఇండో - బంగ్లా స్కౌట్ స్నేహ శిబిరంలో తెలంగాణ రాష్ట్రం తరపున జీఎం పర్సనల్ బసవయ్య ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు. జీఎం పర్సనల్ బసవయ్య మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ఈ క్యాంపు కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించిందని అన్నారు. సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ నుంచి రాజ్యపురస్కార్‌కి అర్హత సాధించిన 11 మంది స్కౌట్స్, 3 యూనిట్ లీడర్లను తెలంగాణ రాష్ట్రం తరపున రెండవ బంగ్లాదేశ్ ఫ్రెండ్‌షిప్ క్యాంపులో భారత్ నుంచి దాదాపు 200 మంది, బంగ్లాదేశ్ నుంచి 250 మంది పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ సుశీల కుమార్, యూనిట్ లీడర్లు, సింగరేణి ఎయిడెడ్ పాఠశాల, కొత్తగూడెం, గోలేటి, మాస్టర్ ఈకే విద్యాలయం, శ్రీశారద విద్యాలయం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల వార్షిక పర్యవేక్షణ



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 - ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల సూచనల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ప్రభుత్వ హైస్కూల్ పరిధిలోని 2 ఇంక్లెన్ ప్రభుత్వ పాఠశాలలను నోడల్ అధికారి డాక్టర్ ప్రభుదయాళ్ మంగళవారం సందర్శించారు. అకాడమిక్ రికార్డులను పరిశీలించారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకై పలు సూచనలు చేశారు. ప్రాథమిక విద్యాస్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచగలిగితే తదుపరి స్థాయిల్లో విద్యార్థులు సులభంగా, ఉత్సాహంగా రాణిస్తారని తెలిపారు.

## స్వచ్ఛంద ప్రజా సేవా చేసే సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది

**-భద్రాద్రి దేవస్థానానికి పూర్వవైభవం తీసుకొస్తాం .. అభివృద్ధి చేసి చూపిస్తాం**
**-మల్లు నందిని విక్రమార్క**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : స్వచ్ఛందంగా ప్రజా సేవ చేసే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు సహకరిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నందిని విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం శ్రీనిధి రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన గ్లోబల్ హ్యూమానిటేరియన్ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి స్పిరిచువల్ స్పీచ్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బడికి వెళ్తున్న విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని సద్గురు మధుసూదన్ సాయి ట్రస్ట్ వారు ప్రారంభిస్తున్నారని, దానికి 50 శాతం నిధులు తెలంగాణ ప్రభుత్వం భరించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల దృష్టికి తీసుకుని వెళ్తానని ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రూ.25లక్షల మంది బాలలకు పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. అదేవిధంగా భద్రాచలం పుణ్యక్షేత్రం ప్రభావం కోల్పోతుందని భవిష్యత్తులో దేశం మొత్తం చర్చించుకునేలా అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 33 దేశాలలో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి సద్గురు మధుసూదన్ సాయిని ఆమె అభినందించారు. అదేవిధంగా కార్యక్రమం నిర్వాహకులు వంగల శేషాద్రిని, వేణుమాధవ్, గొట్టిముక్కలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఉపప్రధానార్చకులు కోటి రామస్వరూపాచార్యకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి వేదాశీర్వచనం తీసుకున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నేటి నుండి మార్చి 15 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ పరీక్ష కేంద్రంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ, స్పందన, జూనియర్ కళాశాలలతోపాటు గరిడేపల్లి మండలంలోని పొనుగోడులో మోడల్ పాఠశాల, గరిడేపల్లిలోని కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. తొలిరోజు 291 మంది ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షకు, రెండవరోజు 285 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతుండగా, ఛీఫ్ సూపరిండెంట్‌గా మాధవి, డిపార్ట్‌మెంటల్ అధికారిగా వీరయ్య తో పాటు మరో 13 మందిని నియమించారు. ఉదయం 8గం.లకు పరీక్షలు ప్రారంభం అవుతుంది. నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రాలకు అనుమతించరు. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్



అమలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించనున్నారు.

# సోమప్ప జాతరను సమిష్టిగా విజయవంతం చేయాలి

## తహసిల్దార్ సైదులు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామపంచాయితీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప సోమేశ్వర ఆలయం వద్ద మార్చి 7నుండి 11 వరకు నిర్వహించే జాతరనుఅధికారులు సమిష్టిగా తో పనిచేసి విజయవంతం చేయాలని తహసిల్దార్ సురగి సైదులు కోరారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమప్ప జాతరఏర్పాట్లపై అధికారులు, ఆలయ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8న మహ శివరాత్రికి స్వామివారిని దర్శించుకోవడం కోసం దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడంతోపాటు ఎండ నుండి ఉపశమనంకోసం షామియానాలు, తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతంలో పారిశుద్య సమస్య తలెత్తకుండా సోమారం గ్రామపంచాయితీ పారిశుద్య సిబ్బందితో జాతర ముగిసే వరకు పనులు చేపడతామన్నారు. పార్కింగ్ స్థలాలు కేటాయించి వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసుఅధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో దేవాదాయశాఖ మేనేజర్ మృత్యుంజయశాస్త్రి, నాయబ్ తహసిల్దార్ మౌనిక, ఎక్సైజ్ ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్, ఆర్ఐ నర్సయ్య, సోమప్ప ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, చిత్తనూరి సత్యనారాయణ, భుజంగరావు, లోడంగి లక్ష్మయ్య, పెండెం సైదులు, అజయ్, ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు, తాగునీరు విడుదల చేయాలని మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో సాగుచేసిన యాసంగి పంటకు సాగునీరు విడుదల చేయాలని నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేశారు. మంగళవారం నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ప్రస్తుత యాసంగి పంటకుసాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల కాకపోవడంతో బోర్లు, బావులు, చెరువులను ఆధారంగా చేసుకొని సాగు చేసిన వరిపంట నీరులేక ఎండిపోయే పరిస్థితి నెలకొందని, వేసవికాలం సమీపించినందున తాగు నీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నందున ప్రభుత్వం వెంటనే సాగు, తాగునీరు విడుదల చేసి ఆదుకోవాలని పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య ప్రతిపాదించగా కల్లూరు ఎంపిటిసి నందిపాటి నాగవేణి బలపరచడంతో సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతవేసవికాలంలో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడం కోసం అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. వైద్యాధికారి పున్నా నాగిని మాట్లాడుతూ మార్చి 3న నిర్వహించే పల్స్‌పోలియో సందర్భంగా నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో 30 బూత్‌లలో120మంది సిబ్బందితో పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు, మార్చి 4, 5 తేదీలలో ఇంటింటా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మండలంలో మంచినీటి ఎద్దడి నివారణకు




ప్రభుత్వం రూ.17 లక్షలు మంజూరు చేసినట్లు మిషన్ భగీరథ ఏఈ మహేష్ తెలిపారు. గృహాలలో మిషన్ భగీరథ పైపులకు ఏర్పాటు చేసిన ఫ్లో వాల్‌ను గృహస్థులు తొలగించడంతో అందరికీ నీరు అందడం లేదని ఫ్లోవాల్‌ను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.మంచినీటి నల్లాలకు ఫ్లోవాల్ తొలగించకుండా గ్రామపంచాయతీల ద్వారా సర్క్యులర్ జారీ చేయిస్తానని ఎండిఓ సోమసుందర్‌రెడ్డి తెలిపారు. మండలంలో53మంచి నీటి ట్యాంకులకుగాను ముసోడు తండా, శ్రీరామ్‌నగర్ గ్రామాల వాటర్ ట్యాంక్‌లకు మిషన్ భగీరథ నీరు అందడంలేదని తెలిపారు. మిషన్ భగీరథ నీటిని పంట పొలాలకు వినియోగిస్తున్న నలుగురిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు ఏఈ శ్రీనాథ్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, పంచాయితీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ గ్రామ నర్సరీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిశీలన

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న నర్సరీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతోపాటు గ్రామపంచాయితీ, అంగన్‌వాడీ కేంద్రాలను డి స్ట్రిక్ట్ పంచాయితీ అధికారి సురేష్‌కుమార్, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఎంపిడిఓ లావణ్యలు మంగళవారం పరిశీలించారు. మాట్లాడుతూ వేసవి కాలం రావడంతో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా విద్యార్థులను వారి తల్లిద ండ్రులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయితీ కార్యాలయాన్ని పరిశీలించి గ్రామంలో పారిశుద్ధ్యం, మంచినీటి కొరత లేకుండా చూడాలని ప్రత్యేక అధికారిని కోరారు.అధికారి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.






# పట్టణానికి వేంచేసిన సీతారామచంద్రస్వామి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై ఐదు రోజులుగా కల్యాణ మహోత్సవాలు దిగ్విజయంగా ముగించుకొని సీతారామచంద్రస్వామివారు మంగళవారం పట్టణంలోని దేవాలయానికి వేంచేశారు. అర్చకులు ప్రాతః కాలార్చన జరిపి ధ్వజ స్తంభానికి అలంకరించిన గరుడ పటాన్ని ఉద్వాసన చేశారు. మహా పూర్ణాహుతి నిర్వహించి మహదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వణ వేదాలను యాగ్నిక స్వామి పఠించారు. భారత, భాగవత,రామాయణ ఉపనిషత్తులను ద్రవిడ పాశురాలను అనుసందానం చేశారు. సీతారామచంద్రస్వామి వారిని పల్లకీలో వేంచేసి వేణుగోపాలస్వామి, గోదాదేవిని ఇతర వాహనాలపై అధిష్టింపజేసి భక్తులే బోయిలుగా పట్టణానికి తీసుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు ముదుంబై దామోదరాచార్యులు, అర్చకులు నరసింహాచార్యులు, వేదాంతం మోహనాచార్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# టైలర్స్‌డే ని ఘనంగా జరుపుకోవాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

కుట్టు మిషన్ కనిపెట్టి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి జీవనోపాధిని కల్పించిన కుట్టు మిషన్ నిర్మాత విలియమ్స్ హోవ్ ని స్మరించుకుంటూ టైలర్స్ సోదరులు ఫిబ్రవరి 28 టైలర్స్‌డేను ఘనంగా జరుపుకోవాలని జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజీ ఉల్లా కోరారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన టైలర్స్ యూనియన్ సమావేశంలో బాజీ ఉల్లా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా టైలర్స్‌డేని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కావున టైలర్స్ సోదరీమణులందరు బుధవారం ఉదయం 10.30కు స్థానిక గాంధీపార్క్ వద్దకు చేరుకొని టైలర్స్‌డేని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ నాయకులు మామిడి శ్రీరాములు, పర్వతపు సతీష్, రామారావు, సిగ సత్యనారాయణ, కోలపూడి డేవిడ్, సిలివేరు సోములు, రెబ్బ శ్రీనివాస్, పి.వెంకటేశ్వర్లు, సిలివేరు శ్రీనివాస్, ఎలమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

**తుంగతుర్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

నేటి నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024కు సంబంధించిన మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్‌లు కె.ప్రభాకర్‌రెడ్డి, పి.నీలారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్‌లు మాట్లాడుతూ తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ బోర్డు రెండు పరీక్ష కేంద్రాలను కెటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల, తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను ఇంటర్ పబ్లిక పరీక్షల సెంటర్లుగా కెటాయించడం జరిగిందన్నారు.మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 392మంది, రెండవ సంవత్సరం మొత్తం విద్యార్థులు 361మంది, ఒకేషనల్ మొదటి సంవత్సరం 74మంది, రెండవ సంవత్సరం 63మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 188మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 183మంది, అదేవిధంగా ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరం 74మంది, రెండవ సంవత్సరం 63మంది విద్యార్థులు, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 204మంది, రెండవ సంవత్సరం 178మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష



రాసే విద్యార్థులకు పరీక్ష సెంటర్ల యందు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీటి వసతి, గాలి, వెలుతురు సౌకర్యాలు ఉండే విధగా ఇంటర్మీడియట్ బోర్డు వారి ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర వ్వహిస్తామని నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని కావున విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఎనిమిదన్నర గంటలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఫార్టమెంటల్ ఆఫీసర్లు జి.శ్రీనివాస్, సీహెచ్. నరేందర్ ఆయా కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాల ఛీఫ్ సూపరింటెండెంట్ ఎం.రమణమ్మ తెలిపారు. పట్టణంలో ఎసీ స్ గురుకుల కళాశాలతో పాటు శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఆమె అన్నారు. విద్యార్థులందరూ హాల్ టికెట్లతో సకాలంలో పరీక్షలకు హాజరు కావాలని ఆమె అన్నారు. ఉదయం 9గంటల నుండ మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులందరూ హాల్ టికెట్లతో సకాలంలో హాజరు కావాలని ఆమె అన్నారు. ఒక నిమిషం ఆలస్యమైనా ఎగ్జామ్ సెంటర్లలోకి విద్యార్థులను అనుమతించమని ఆలస్యం కాకుండా చూసుకోవాలని అందుకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే డిబార్ చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడ పెట్టనున్నట్లు తెలిపారు. ఇంటర్ పరీక్షలు రాయబోయే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఏదైనా మానసిక ఒత్తిడి ఉంటే విద్యార్థుల కోసం టెలి మానస్ పేరులో 14416 లేదా 1800-914416టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి కౌన్సిలింగ్ తీసుకోవచ్చని ఇంటర్ బోర్డు తెలిపిందని ఆమె అన్నారు. విద్యార్థులందరికి బెస్ట్ ఆఫ్ లక్ తెలిపారు.

# దొంగబాబాలకు దేహశుద్ధి .. పోలీసులకు అప్పగింత

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

ఇద్దరు దొంగ బాబాలకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన మంగళవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే .. దొంగ బాబాల రూపంలో ఇద్దరు వ్యక్తులు గ్రామంలో ప్రవేశించి బిక్షాటన పేరుతో ఊర్లో తిరుగుతూ గ్రామంలోని ఒక వ్యక్తి ఇంట్లోకి వెళ్లి ఆ వ్యక్తికి కష్టాలు పోయి మంచి జరిగే విధంగా పూజలు చేస్తామంటూ మాటల్లో పెట్టి ఇంట్లో నుంచి రూ.2వేలు దొంగలించి వెళుతుండగా అనుమానం వచ్చిన ఆ వ్యక్తి కేకలు వేయగా చుట్టుపక్కల గ్రామస్తులు ఆఇద్దరు దంగ బాబాలను పట్టుకొని విచారించగా వారి దగ్గర నుంచి రూ.2వేలు దొరకడంతో గ్రామస్తులు ఆ దొంగ బాబాలకు దేహ శుద్ధి చేసి గ్రామపంచాయతీలో నిర్బంధించి అనంతరం గ్రామస్తులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నట్టుగా గ్రామస్తులు తెలిపారు. యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎం.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎండీ.షదుల్,



ఎండీ.జహంగీర్ ఇద్దరు సిద్దిపేట, ఎల్లారెడ్డికి చెందిన ఇద్దరు వ్యక్తులు యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో సమాచారం తెలిసిన వెంటనే యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎం.రమేష్ వీరిని అదుపులోకి తీసుకొని 109 సీఆర్.పీ.సీ క్రింద యాదగిరిగుట్ట తహసిల్దార్‌కి బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు.

# మహిళల సమస్యల పరిష్కారంలో పార్టీ అభివృద్ధికై నిరంతరం శ్రమిస్తా

## -బీజేపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర

**రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళల, యువతుల, బాలికల సమస్యల పరిష్కారం కోసం పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, తనకిచ్చిన పదవికి మరింత వన్నెతెస్తానని జిల్లా బీజేపీ మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా పార్టీ అధ్యక్షులకు హృదయపూర్వక




ధన్యవాదములు తెలియజేశారు. నమ్మకంతో బాధ్యత అప్పగించారని, అంతే నిబద్ధతతో పనిచేసి మహిళా మోర్చాను అన్ని మోర్చాలకంటే దీటుగా తయారుచేసి తెలంగాణ రాష్ట్రంలోనే యాదాద్రి జిల్లాను నెంబర్ వన్ ప్లేస్‌లో పెడతానని బుల్లెట్ మాధురి చంద్ర హామీ ఇచ్చారు.

# పారుపల్లి గ్రామంలో చెట్ల నరికివేత, నీటి కాలువ మూసివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

రాజాపేట మండలం పారేపల్లి గ్రామస్తుల తరపున జిల్లా కలెక్టర్‌కు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. పారుపల్లి గ్రామ వాసులమైన తాము గ్రామంలోని ఒక సమస్యను దృష్టికి తీసుకురావాలని ఫిర్యాదు చేస్తున్నట్టు చెప్పారు. ఇటీవల తమ గ్రామంలో కొందరు వ్యక్తులు చెట్లను నరికి నీటి కాలువను మూసివేసిన సంఘటన జరిగిందని, ఈ చర్యలు పర్యావరణానికి హానీ కలిగించడమే కాకుండా ఆ ప్రాంతం యొక్క నీటి సరఫరా, పర్యావరణ వ్యవస్థకు అంతరాయం కలిగిస్తాయని వివరించారు. పరిస్థితిని అంచనా వేయడానికి, మరింత నష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడానికి తమ గ్రామానికి తక్షణ తనిఖీ కోసం ఒక అధికారిని పంపవలసిందిగా కోరుతున్నట్లు చెప్పారు. ఈ విషయంలో వెంటనే స్పందించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.




# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## -ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**వలిగొండ, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ సెంటర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సవరం 178 మంది, ద్వితీయ సంవత్సరం 173 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. అదేవిధంగా ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాల సెంటర్‌లో ప్రథమ సంవత్సరం 153 మంది, ద్వితీయ సంవత్సరం 137 మంది విద్యార్థులు వ్రాయనున్నట్లు ప్రిన్సిపాల్ వై.రామ, లక్ష్మీకాంత్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లును పూర్తి చేశామని, అన్ని మౌళిక వసతులు ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి ప్రవేశం ఉంటుందని, ఒక్క నిమిషం అలస్యం అయిన ప్రవేశం ఉండదని, విద్యార్థులు 8:45 గంటల వరకే సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. ఎస్ఐ డి.మహేందర్ లాల్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షల సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు సమయానికి సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.

# పాముకుంటలో గట్టగల్ల ఎల్లయ్య వర్ధంతి

**రాజాపేట, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో గట్టగల్ల ఎల్లయ్య 19వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ వర్ధంతిలో మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం, మూల పోశయ్య, జంగా అంజయ్య, రచ్చ నరసింహులు, సొంత సారపు లక్ష్యం పతి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య పాల్గొని జెండా ఆవిష్కరించి ఎల్లయ్య గురించి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై రాజాపేట మండల కార్యదర్శిగా పనిచేస్తూ రాజాపేట మండలంలో గల బంజరాయ భూములను పోరంబకు భూములను పేదలకు పట్టాలు ఇవ్వాలని, పేదలకకు ఇల్లు నిర్మించాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యయం తోటి రోడ్లు వేయించడం జరిగిందన్నారు. పేదలకు భూములు పంపకం జరిగింది. ఎన్నో పేదలకు సంక్షేమ పథకాలను అందించిన గట్టగల ఎల్లయ్య అని అన్నారు. అలాగే మండల పార్టీ కార్యదర్శి సిగుల లింగ మాట్లాడుతూ.. రాజకీయ గురువుగా ఒక అన్నగా పార్టీ సిద్ధాంతాలు నేర్పుతూ ప్రేరణతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాజాపేట మండలంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని, నిజమైన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.



# సామాన్యుడు కేంద్రంగా పరిశోధనలు జరగాలి

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :*

సామాన్యుడు కేంద్రంగా పరిశోధనలు జరగాలి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్‌లో కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ సంయుక్తంగా ఈనెల 27,28 (మంగళ, బుధ)తేదీలల్లో విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డీన్ ఆచార్య పి.అమరావేణి అధ్యక్షతన రెండురోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్న సెమినార్‌లో బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసం గించారు. ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు ఆచార్య వి.అప్పారావు మాట్లా డుతూ 1991 తరువాత దేశంలో విస్తృత మార్పులు చోటు చేసుకు న్నాయన్నారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు ఉద్యోగా వకాశాలు చాలా ఉన్నాయ న్నారు. ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి ఆచార్య సంజయ్ భియాని దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడుతూ సెమినార్‌లలో వచ్చే పత్రాల ద్వారా విధాన నిర్ణయాలు సులభం కావాలన్నారు. 2047లోగా భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ఉండాలన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఐసీఎస్ఎస్ఆర్ గౌరవ సంచాలకులు ఆచార్య



బి.సుధాకర్‌రెడ్డి, సెమినార్ సభ అధ్యక్షురాలు ఆచార్యా పి.అమరావేణి, డైరెక్టర్ ఆచార్య రాజేందర్ కట్ల మాట్లాడారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి, ఆచార్య పి.వరలక్ష్మీ, ఆచార్య కె.రాజిరెడ్డి, కె.ఓంప్రకాష్, చింతకిందిరాజేశం, కళాశాల సహాయ రిజిస్ట్రార్ డా.పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యానికి ఇతర శాస్త్రాలతో అవినాభావ సంబంధం ఉండాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :*

సాహిత్యానికి ఇతర శాస్త్రాలతో అవినాభావ సంబంధం ఉండాలి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ తెలుగు విభాగ అధిపతి ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన మంగళవారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు కేయూ తెలుగు ఆచార్యులు సాహి త్యసేవలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. స్ఫూర్తి ప్రదాతలు విశ్వ విద్యాలయ పూర్వపు ఆచార్యులు అని కొనియాడారు. మొదటి తరం అధ్యాపకుల విద్యాసేవల పునాదులపై కేయూ నిలబడిందన్నారు. ఆ గురు పరంపరను



కొనసాగించాలని అన్నారు. కానీ నేటి విద్యార్థి అధ్యాపకుని మధ్య అంతరం పెరుగుతుందని వాపోయారు. వృత్తిపట్ల గౌరవం ఉన్నప్పుడు మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. సాహి త్యంతో సమాజ పోకడలు తెలుస్తాయని అన్నారు. క్లాస్‌రూమ్ చచ్చుబడితే సమాజం చచ్చు బడుతుందన్నారు. విద్యార్థులు ఇతర విషయాలపై ఆసక్తి కలిగి ఉండటం మన చరిత్రపై అవగాహన లేకపోవడం శోచనీయం అన్నారు. విమర్శిని పరిశోధన పత్రికను రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, ఆచార్య ఆర్.మల్లి కార్జునరెడ్డి, శాతవాహన విశ్వ విద్యాలయ పూర్వపు వైస్‌ఛాన్సలర్ ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, తెలుగు అకాడమీ పూర్వపు సంచా లకులు ఆచార్య కొంకా యాదగిరి, విశ్రాంత తెలుగు ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మహే, డా.గంగకిషన్‌ప్రసాద్, ఇతరులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆరుసెషన్‌లలో 35పత్రాల సమర్పణ జరిగినట్లు ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. కార్యక్రమంలో పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప యాత్ర

# విజయవంతం చేయాలి

**-నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మార్చి 1వ తేదీన జరిగే విజయసంకల్ప యాత్ర గురించి యాత్ర ప్రముఖ్ మార్టిన్ లూథర్ అధ్యక్షతన నిర్వహించిన విజయసంకల్ప సభ సన్నాహక సమావేశంలో వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసంకల్ప యాత్ర విజయవంతం చేయాలని తూర్పు నియోజకవర్గం జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులతో విస్తృతంగా చర్చించి గంట రవికుమార్ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి డాక్టర్ మురళీధర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం, సతీష్‌షా, మాజీ మేయర్ డా.రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, సిద్దం నరేష్, కృష్ణకిషోర్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, గాడిపెల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్‌గుప్తా, అధికార ప్రతినిధి తాబేటి వెంకట్‌గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసి రాజు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల మహేష్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు భరత్‌వీర్, బీజేపీ నాయులు సముద్రాల పరమేశ్వర్, వన్నాల వెంకటరమణ, పలుమోర్చ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు, బీజేపీ డివిజన్ అధ్యక్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :*

కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని రెండవ రోజు యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. పార్ట్‌టైం అధ్యాపకుల డిమాండ్లు అర్హత కలిగిన పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టర్ అధ్యాపకులుగా క్రమబద్ధీకరించాలని,పార్ట్‌టైం అధ్యాపకుల పీరియడ్ రెమ్యునరేషన్ రూ.700 నుంచి రూ.1000 పెంచాలని ధర్నా నిర్వహించారు. గత పదిహేను సంవత్సరాలుగా ప్రతినెలా జీతంలేకున్నా ఉన్నత విద్యను బోధిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యం వహించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో పార్ట్‌టైం అధ్యా పకుల అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు, డాక్టర్ దేవోజినాయక్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్ నాయక్, డాక్టర్ మాధవి, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ నవీన్, డాక్టర్ మౌనిక యశోధర సద్గుణ మయూరి నాగరాజు, డా.శేఖర్ పాల్గొన్నారు.



# త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన హోమియో డాక్టర్స్

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :*

ఓరుగల్లు సిటిజన్ ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో ఆత్మీయ పౌరసన్మానం హన్మ కొండలోని డి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం సాయ ంత్రం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసే



నారెడ్డిని ఓరుగల్లు హోమి యోపతి మెడికల్ అసోసియేషన్ (ఐఏహెచ్‌పీ) ఇండియన్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషియన్స్ హన్మకొండ -వరంగల్ కమిటీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఐఏహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆరోగ్యదర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ రావు, అధ్యక్షులు డాక్టర్ భీమగాని లక్ష్మీనా రాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.రాంబాబు, ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆచార్య బియ్యాల జనార్ధన్‌రావు వర్ధంతి సందర్భంగా నివాళులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :*



పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివాసుల ఆత్మబంధువు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఆచార్య బియ్యాల జనార్ధన్‌రావు 22వ వర్ధంతి సంద ర్భంగా కేయూ జంక్షన్‌లో నివాళుల ర్పించారు. ప్రొ.జనన్న మాటే తెలంగాణ బాటై తెచ్చుకున్న రాష్ట్రంలో ఆయన ఆశలు ఇంకా మిగిలే ఉన్నా యన్నారు. ఈకార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ రాజన్న, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేష్, లంక రాజగోపాల్, మాదాసి రమేష పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :*



వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు చేపడుతున్నట్లు, అలాగే ఇప్పటివరకు పూర్తిచేసిన, కొనసాగుతున్న అభివృద్ధి పనుల నివేదికలను డివిజన్‌ల వారిగా సమర్పించాలని నగరమేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని పలు పథకాల కింద మే 2021నుంచి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66డివిజన్‌లలో చేసిన అభివృద్ధి పనుల నివేదిక, వేసవి పటిష్ట ప్రణాళిక, నాలాల పూడికతీతపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలోపర్యటించి 2023సం,లో 2217లీకేజీలను గుర్తించి 1649లీకేజీలను అరికట్టడం జరిగిందని, నూతనంగా ఉత్పన్నమైన లీకేజీలను అరికట్టాల్సి ఉందని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు బీఎల్.శ్రీనివాసరావు, రాజయ్య, శ్రీనివాస్, డీఈలు సంతోష్‌బాబు, సారంగం, రవికిరణ్, రవీందర్, ఏఈలు పాల్గొన్నారు.

# న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి :

హనుమకొండలో త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వం శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం(ఎన్ఐఎల్పి) ప్రారంభంపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఎన్ఐఎల్పి కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ప్రాజెక్టు ఆఫీసర్ తుమ్మ రమేష్‌రెడ్డి, డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, జడ్పిసీ ఈవో విద్యాలత, అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాసరావు, డీపీవో లక్ష్మీరమాకాంత్, సంక్షేమ అధికారులు రామ్‌రెడ్డి, నిర్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




యాదగిరిగుట్ట , ఫిబ్రవరి27,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలంలో రూ.500లకే గ్యాస్, 2000 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ప్రారంభోత్సవంలో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీల్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామని, జీవో రిలీస్ చేసినందుకు గ్యారెంటీల అమలుకు దశ దిశ నిర్దేశం చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పోలీసులకు జిల్లా ఎస్పీ సూచనలు



ప్రభాతవార్త, సూర్యాపేట: జిల్లా పోలీసు కార్యాలయం నందు మంగళవారం ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనాలతో కలిసి పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. గత నెలలో జరిగిన కేసుల నమోదు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, కోర్టు విధులు, కేసుల్లో శిక్షల అమలు, క్వాలిటి ఆఫ్ ఇన్వెస్టిగేషన్, సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్, పోలీసు పని విభాగాలు, డయల్ 100 ఫిర్యాదులపై సిబ్బంది స్పందన, పిటిషన్ మెనెజ్మెంట్ సిస్టం, రిషప్షన్ నిర్వహణ లాంటి అంశాలపై చర్చించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా నేరెడుచర్ల, మోతే పోలీసు స్టేషన్‌ల పరిధిలో నమోదైన పోక్సో చట్టం కేసుల్లో గతంలో ఇద్దరు నేరస్తులకు జీవితఖైదు శిక్షలు విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, జీవితఖైదు ఉత్తర్వులు అమలైయ్యేలా పని చేసిన కోర్టు కానిస్టేబుల్‌లకు, బరోసా సెంటర్ సిబ్బందికి డీజీపీ కార్యాలయం మహిళా రక్షణ విభాగం అందించిన ప్రశంసా పత్రాలను ఎస్పీ భరోసా సెంటర్ మహిళా ఎస్ఐ మౌనిక, ఏఎస్ఐ సైదాబి, నెరెడుచర్ల పీఎస్ కోర్టు కానిస్టేబుల్ లింగయ్య, మోతే పోలీస్ కానిస్టేబుల్ రవీందర్‌లకు అందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, కోదాడ డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌లు రాజేష్, శివకుమార్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వీర రఘవులు, సీఐలు రాజశేఖర్, రాము, రజిత రెడ్డి, సురేందర్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు, ఐటీ కోర్, డీసీఆర్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.

### నార్కోటిక్ డాగ్ రోలెక్స్‌కు ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ నందు సిల్వర్ మెడల్

ఈనెల 16వ తేదీన లక్నోలో జరిగిన 67వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ నందు సూర్యాపేట జిల్లా పోలీసు విభాగానికి చెంది నార్కోటిక్ డాగ్ రోలెక్స్ ఉత్తమ ప్రతిభ చూపి నార్కోటిక్ పదార్థాల గుర్తింపులో సిల్వర్ మెడల్ గెలిచింది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే తన కార్యాలయం నందు డాగ్ రోలెక్స్‌కు మెడల్ అందించారు. అనంతరం డాగ్ హ్యాండిలర్ సతీష్‌ను, ఇంచార్జి అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఆర్మూడ్ రిజర్వ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్‌ఐ నర్సింహ, ఆర్ఎస్ఐలు సురేష్, రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సెమిస్టర్ ఫలితాలు విడుదల



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలో గత డిసెంబర్‌లో నిర్వహించిన డిగ్రీ 1,3,5 సెమిస్టర్ ఫలితాలు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు.మొదటి సెమిస్టర్‌లో మొత్తం 6927 మంది విద్యార్ధులు పరీక్షలకు హాజరు కాగా 25.8శాతం ఉత్తీర్ణత సాధించగా, 73.7 శాతం ప్రమోట్ అయ్యారని, మూడవ సెమిస్టర్‌లో 7135 విద్యార్థులలో 31.9 శాతం ఉత్తీర్ణత కాగా, 67.8శాతం ప్రమోట్ అయ్యారని, ఐదవ సెమిస్టర్‌లో 9105 మంది విద్యార్థులలో 31 శాతం ఉత్తీర్ణత సాధించగా 68 శాతం ప్రమోట్ అయినట్లు కంట్రోలర్ ఎగ్జామినేషన్స్ డా॥జి.ఉపేందర్ రెడ్డి తెలిపారు.తమ ఫలితాలపై సందేహం ఉన్న విద్యార్థులు ఒక్కో సబ్జెక్టుకు రూ.200 చోప్పున చెల్లించి మార్చి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఫలితాలను తెలుసుకోవడానికి మరియు రివాల్యుయేషన్‌లను మోబైల్ యాప్ ద్వారా విద్యార్థులే స్వయంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, డా॥జి.లక్ష్మీప్రభ, డా॥కె.ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి




నిడమనూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః

అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి అయన హాజరై మాట్లాడారు.

వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు అయన సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఎంపిటీసీ మొల్క సుగుణమ్మ ఎర్రబెల్లి జాతర సమయంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అమె సమావేశంలో కోరారు.

దీంతో పాటు నిడమనూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీయాలని డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపీపీ బొల్లం జయమ్మ, జడ్పీటీసీ నందికొండ రాజేశ్వరి, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, ఎంపీడీవో వెంకటేశం, ఎంపీటీసీ మొల్క సుగుణమ్మ, రాణి రమేష్, శ్రీను, రాధ, కృష్ణ, సంజయ్, సూపరిండెంట్ రమేష్, పలు శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**-విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు**



ప్రభాతవార్త, సూర్యాపేట: జిల్లాలో వచ్చే లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్వర్వర్ల పాత్ర కీలకమని, ఆ దిశగా విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజున పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లు చేపట్టే విధి విధానాలపై మాస్టర్ ట్రైనర్స్ ఈ సందర్భంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ డీఏఓ శ్రీధర్ రెడ్డి, ఎల్‌డీఎం బాపూజీ, ఎన్నికల పరివేక్షకులు శ్రీనివాస రాజు, రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్స్ వి.రమేష్, పి.వెంకటేశ్వర్లు, సిహెచ్.శ్రీనివాస్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

